# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 1, సంచిక 4 | డిసెంబర్, 2021 | పుటలు 30


# వార్షికోత్సవ సంచిక

## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-5 | కీర్తి కిరీటాలు |
| 6 | సంపాదకీయం |
| 6 | ముఖాముఖీ |
| 7 | బహిరంగ వేదిక |
| 8-9 | ఆలంబన క్షేత్రం |
| 10-17 | సౌభ్రాతృత్వ పేజీలు |
| 18 | వివాహ వేదిక |
| 19-21 | ప్రతిభాస్థలి |
| 22 | మన యూట్యూబర్స్ |
| 23 | ఆరోగ్యమస్తు |
| 24 | సౌందర్యమస్తు |
| 25 | మన సంపదలు |
| 26-29 | ప్రశంసా వర్షం |
| 30 | ఐక్యవేదిక విశేషాలు |




## వసంతం పూర్తి

ముమ్ముందు మరెన్నో...

మీ సహకారం, భాగస్వామ్యం మరియు వ్యాప్తికి శిష్టకరణాలందరికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు.

### కొత్త శీర్షికలు...

యూట్యూబర్స్




హెల్త్ టిప్స్



బ్యూటీ టిప్స్



## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

SISTAKARANAM IKYAVEDIKA
శిష్టకరణం ఐక్యవేదిక

www.skiv.online

## సమాజ వార్తవాహిని

# ఓబిసి, బీసీ-ఏ ప్రయత్నాలను తీవ్రతరం చేస్తున్న శిష్టకరణాలు

## తెలంగాణలో...

తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ శ్రీ వకులాభరణం కృష్ణ మోహన్ గారిని  మరియు సభ్యులను మర్యాదపూర్వకంగా రాష్ట్ర శిష్టకరణం సంక్షేమ సంఘం నాయకులు కలవడం జరిగినది. ఇట్టి సమావేశములో హైదరాబాద్ శిష్టకరణ సంఘ భవనము నిర్మాణానికి అవసరమైన స్థలము, నిధులు, ప్రభుత్వం కేటాయించాలని తెలంగాణ బీసీ మంత్రివర్యులకు మరియు బిసి కమిషన్ చైర్మన్ మరియు సభ్యులకు(4), రాష్ట్ర శిష్టకరణం సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ డివి కృష్ణారావు శిష్టకరణం, కోశాధికారి శ్రీ ఉరిటి పార్వతీశ్వరరావు చేతుల మీదుగా వినతి పత్రం సమర్పిచడము జరిగినది. ప్రతిగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వినతిని మన్నించినందుకు శిష్టకరణం సంక్షేమ సంఘం ధన్యవాద అభినందనలు తెలిపారు.



## చీపురుపల్లి లో...

చీపురుపల్లి మండలం కర్లాం గ్రామం లో రాష్ట్ర బీసీ కమిషన్ ఏర్పాటు చేసిన సభలో విజయనగరం జిల్లా శిష్ట కరణ సంఘం అధ్యక్షులు రేగులవలస ఆనంద్ పట్నాయక్, చీపురుపల్లి శిష్ట కరణ సంఘం ముఖ్య సలహాదారులు సి.ఎచ్ కేశవరావు మాస్టర్, అధ్యక్షులు రఘుపాత్రుని శివ, ప్రధాన కార్యదర్శి ప్రభాత్ కుమార్, ఉపాధ్యక్షులు రఘుపాత్రుని శ్రీను గార్ల ఆధ్వర్యంలో బీసీ కమిషన్ సభ్యులు రిటైర్డ్ హైకోర్ట్ జడ్జ్ శ్రీ శంకర్ నారాయణ్, రాష్ట్ర బి.సి కమిషన్ సభ్యులు శ్రీ పక్కి దివాకర్, శ్రీ ముసలయ్య , శ్రీ కృష్ణప్ప, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) గారి సమక్షంలో శిష్టకరణ కులస్థులుమైన మేము ఒరిస్సా రాష్ట్రము నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వలస వచ్చి స్థిరపడినామని, మేము అల్ప సంఖ్యాకులమైన కులస్థులము, మా కులానికి ఎటువంటి నిర్ధిష్టమైన లిపి లేదు, భాష ఉంది, ప్రధానంగా మా కులమునకు కులవృత్తి లేదు, గ్రామ కరనీకరణ వ్యవస్థలోని దస్తావేజులు వ్రాయుతలోను ఎక్కువ కుటుంబాలు జీవనోపాధిగా గడిపేవారని, గ్రామ కరనీకరణ వ్యవస్థ రద్దు చేయడం కారణంగా ఎక్కువ కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి ఆర్థికపరమైన ఇబ్బందులకు గురి అయ్యినారని వివరించారు.

ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి సామాజికంగా, ఆర్థికంగా వెనుక బడిన శిష్టకరణ కులస్తులు అయిన మమ్మల్ని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు క్రీ|| శే|| వైస్సార్ దయవలన రాష్ట్రము లో BC "D" గా గుర్తిస్తున్న మాకు BC "A" గా గుర్తించాలి అని మరియు కేంద్రం లో OBC గా చేయుటకు తమ వంతు సహకారం చేయవలసినది గా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు భావితరాలకు ఎంతో మేలు జరుగుతుంది అని కమిషన్ కు వివరించారు.





## విజయనగరం లో...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బి.సి కమీషన్ చైర్మన్ శ్రీ ఎ. శంకరనారాయణ గారు, బీసీ కమిషన్ సభ్యులు శ్రీ పక్కి దివాకర్ గారు, శ్రీ ముసలయ్య గారు, శ్రీ క్రిష్ణప్ప గారు 27-10-2021 నాడు విజయనగరం జిల్లా పర్యటన కు వచ్చిన సందర్భంగా విజయనగరం జిల్లా శిష్ట కరణ సంఘం సభ్యులు వారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం, శాలువా తో సత్కరించి మన శిష్ట కరణ కులాన్ని బి సి'ఎ" లో చేర్పించాలని వినతిపత్రం సమర్పించారు. కమీషన్ సభ్యులు అయినప్పటికీ మనతో పాటు చైర్మన్ గారికి వినతిపత్రాన్ని అందజేశారు శ్రీ పక్కి దివాకర్ గారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.పి. గౌరీశ్వరరావు గారు, గౌరవాధ్యక్షులు త్రినాథ్ ప్రసాద్ గారు, ఎమ్.పి  తిరుపతి రావు గారు, త్యాడ ప్రసాద్,  ఏ.టి.వి. ప్రసాద్, రేగ సురేష్ ( గోవింద), బలివాడ బాల భాస్కరరావు, బోగిల శ్రీనివాసరావు, బలివాడ రమణ, డి.రమేష్, పక్కి నాగేశ్వరరావు,బగ్గాం మోహన్, మరియు శ్రీ మురళీ భగవాన్ గారు తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ శిష్ఠకరణ సంఘం ఉపాధ్యక్షులు శ్రీ సుధాకర్ పట్నాయిక్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.



## మన కార్పొరేషన్ సభ్యులు...

సామాజికంగా వెనుకబడిన తమ కులాన్ని ఓబీసీ జాబితా లో చేర్చాలని బీసీ కమిషన్ చెర్మన్ జస్టిస్ ఎ. శంకరనారాయణ గారు మరియు కమిషన్ సభ్యులను ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ శ్రీమతి అనుషా పట్నాయక్ గారు డైరెక్టర్లు తో కలిసి కోరారు. శుక్రవారం (29.10.21) ప్రభుత్వ అతిథిగృహం లో బీసీ కమిషన్ చైర్మన్ జస్టిస్ ఎ. శంకరనారాయణ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కమిషన్ సభ్యులు పక్కి దివాకర్ గారు, అవ్వరు ముసలయ్య గారు, మరక్క గిరి కృష్ణప్ప లను కూడా కలిసి తమ కుల స్థితి గతులను వివరించారు. గత ఆగస్ట్ నెల 13న ఇదే కమీషన్ ను విజయవాడ లో కలిసిన శ్రీమతి కే. అనూషా పట్నాయిక్, కమిషన్ ను మరోమారు కలిసిన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన శిష్టకరణాలను ఓబీసీ జాబితా లో చేర్చి ఆదుకోవాలని, ఓబీసీ లేకపోవడం వలన తమ కులానికి చెందిన వారు నష్టపోతున్న పరిస్థితులను కమిషన్ కు వివరించినట్లు ఆమె తెలిపారు.



## వైజాగ్ సంఘం...

తే. 29-10-2021 ది. శుక్రవారం వైజాగ్ శిష్ట కరణాల సంక్షేమ సంఘం, విశాఖపట్నం ప్రధాన కార్యదర్శి శ్రీ పి.వి.టి. రమణా రావు గారి నాయకత్వములో మహిళ నాయకురాలు శ్రీమతి కూరాడ పావని, సంఘ కోశాధికారి మంత్రి ఉమామహేశ్వర రావు, గాజువాక శిష్ట కరణ సంఘ నాయకులు శ్రీ ప్రతాపరావు శ్రీనివాసరావు మరియు కంచారపాలెం శాఖ ఆరనైజింగ్ కార్యదర్శి శ్రీ బాసురి శ్రీనివాసరావు గార్లు రాష్ట్ర వెనుకబడిన తరగుతుల కమిషన్ చైర్మన్ గౌరవనీయులు శ్రీ శంకరనారాయణ మరియు గౌరవనీయులు శ్రీ పక్కి దివాకర్ గార్లకు బి.సి. రిజర్వేషన్ లో ప్రస్తుతం బి.సి. "డి" లో ఉన్న మన శిష్ట కరణముల కులాన్ని బి.సి."ఎ కు మార్చ వలసినదిగా కోరుచూ అందుకు తగిన వివరములు తో కూడిన విజ్ఞాపన పత్రమును విశాఖపట్నం గవర్నర్ బంగ్లా లో సమర్పించడం జరిగినది. అందుపై సదరు కమిషన్ తగిన చర్యలు తీసుకొనగలమని  తెలియజేసినారు గాన సభ్యులు అందరికీ తెలియ జేయడమైనది అని శ్రీ పి.వి.టీ. రమణరావుగారు ప్రకటించారు.



# కీర్తి కిరీటాలు

## శ్రీ వెంకయ్య నాయుడు గారి సమక్షంలో శ్రీ ప్రభాకర్ గారికి సన్మానం

5-11-2021 విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో విశాఖపట్నానికి చెందిన విశాఖసాహితి సంస్థ యొక్క స్వర్ణోత్సవాల సందర్భంగా వారి ఆధ్వర్యంలో మన శిష్టకరణ ప్రముఖ కవి శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారికి సన్మానం జరిగింది. వీరికి లేఖ అభినందనలు.




## కుమారి షణ్ముఖ ప్రియకు సత్కారం

ఇండియన్ ఐడిల్-12లో ప్రతిభ చూపిన షణ్ముఖ ప్రియను ఆమె చదువుతున్న కళాశాల అధ్యాపకులు సత్కరించారు. రామాటాకీస్ దరి శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాలలో ఈ సత్కారం జరిగింది. ఇదే కళాశాలలో షణ్ముఖప్రియ బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ షణ్ముఖ ప్రియ తమ కళాశాలలో చదవడం తమకు గర్వకారణమన్నారు. ఆమె ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.



## స్టాండింగ్ కౌన్సిల్ లో శ్రీ గణపతి పట్నాయక్

శ్రీ బలగ గణపతి పట్నాయక్ గారు శ్రీకాకుళం మునిసిపల్ కార్పొరేషన్ లో స్టాండింగ్ కౌన్సిల్ లో పానెల్ అడ్వొకేట్ గా నియమితులైనందుకు అభినందనలు. శుభాకాంక్షలు.



## చి|| స్వాతికి పిజిసిఇటిలో మొదటి ర్యాంక్

జువాలజీ స్ట్రీమ్‌లో APPGCETలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించినందుకు శ్రీ డొంకాడ చెన్నకేశవస్వామి (హిందీ పండిట్, కొప్పెర్ల) కుమార్తె అయిన చి|| డొంకాడ స్వాతి లక్ష్మి గారిని అభినందిద్దాం. ఆమె ఎంఆర్ కాలేజీలో చదివింది.

ఇటీవలే స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షలో ఎంపికై, ప్రస్తుతం విశాఖపట్నంలోని ఆదాయపు పన్ను శాఖలో క్లర్క్‌గా పనిచేస్తున్న ఆమె సోదరుడిని కూడా లేఖ అభినందనలు తెలియజేస్తోంది.



## "చందు" కు 3 మెడల్స్, ప్రశంసా పత్రం

విశాఖపట్నం, రైల్వే న్యూ కాలనీ లో గల హరగోపాల్ పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు అందరూ ఉదయాన్నే త్వరగా లేచి బయలుదేరి పాఠశాలకు వెళ్లారు. ఈ వేడుకల సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్రావు నాయుడు మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యార్థులందరూ ఉండాలన్నారు. క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై బోధనపై కూడా శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఈ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నచి.గండ్రేటి సాయిచరణ్ (చందు) 3 మెడల్స్ తోపాటు ప్రశంసాపత్రాన్ని కైవసం చేసుకున్నారు. లేఖ తరుపున శుభాకాంక్షలు.



## శ్రీ తిరుమలరావుకు గురు స్పందన పురస్కారం

రాజాం మండలం, కొత్తవలస ఎంపియుపి పాఠశాల సాంఘిక శాస్త్రోపాధ్యాయులు కుదమ తిరుమలరావుకు గురు స్పందన పురస్కారం లభించింది. శ్రీకాకుళంలో స్పందన ఈదా నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన జరిగిన ట్రెండ్ సదస్సు వేదికపై తిరుమలరావుకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేసారు.

ఈమేరకు తిరుమలరావును శాలువా, అభినందన పత్రం, జ్ఞాపికలతో జిల్లా విద్యాశాఖాధికారిణి జి. పగడాలమ్మ ఘనంగా సత్కరించారు. తొలుత తిరుమలరావు వేదికపై పాల్గొని ప్రసంగించి స్వీయగీతం వినిపించారు.

విద్యార్థులలో అంతర్గతంగా దాగియున్న సృజనాత్మకతను వెలికితీసే దిశగా నిరంతరమూ శ్రమించే తిరుమలరావు గతంలో రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ చేతులమీదుగా జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని పొందియున్నారు.



# కీర్తి కిరీటాలు

## మన రచయితల కు బాల సాహిత్య పురస్కారాలు

ప్రభుత్వ జూనియర్ కళాశాల పార్వతీపురం లో తేది 14-11-2021న సాహితి లహరి పార్వతీపురం వారు శ్రీమతి మంచిపల్లి సత్యవతి స్మారక జాతీయ సాయి బాలసాహిత్య పురస్కార ప్రదానోత్సవం సాహితీ లహరి వ్యవస్థాపకులు శ్రీ మంచి పల్లి శ్రీరాములు అధ్యక్షతన, ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి రచయిత, ఏపీ ప్రభుత్వ విద్యా శాఖ డైరెక్టర్ శ్రీ వాడ్రేవు చిన వీరభద్రుడు, ఐఏఎస్, మరియు విశిష్ట అతిథిగా కేంద్ర బాల సాహితి అవార్డు గ్రహీత శ్రీ బెలగాం భీమేశ్వరరావు గారు, మంచిపల్లి సేవ సంస్థ సభ్యుల సన్నిధిలో బాల సాహిత్య సాహిత్య రంగ సేవా పురస్కారం శ్రీ బెహరా ఉమామహేశ్వర రావు గారికి మరియు బాలసాహిత్య కథ గేయ సంపుటాల విజేత శ్రీ వెంకటేశ్వరరావు పట్నాయక్ గారికి ఘనంగా సన్మానించడం జరిగినది. శిష్టకరణ బంధువుల తరుపున పురస్కార గ్రహీతలకు అభినందన శుభాకాంక్షలు తెలియ పరుస్తున్నాము.

*పోలాకి అప్పారావు ,*
*విజయనగరం అధ్యక్షులు (ఎక్స్ ), ఎస్కె డబ్ల్యూ ఏ*





## శ్రీ సురేష్ కుమార్ గారికి పదవోన్నతి



ప్రముఖ శిష్టకరణ విద్యావేత్త, జీవశాస్త్ర ఉపన్యాసకుడు శ్రీ రేగ సురేష్ కుమార్ (ప్రిన్సిపాల్, జూనియర్ కాలేజి, గుర్ల) గారు విజయనగరం జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి గా 12-11-2021 నాడు పదవీ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేద్దాం.

## శ్రీ సదాశివుని కృష్ణ గారికి సన్మానం

12-11-2021 నాడు శ్రీకాకుళంలో జరిగిన జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారి సమావేశంలో ముఖ్య అతిథులుగా గౌ. రాష్ట్ర శాసన సభాపతి (స్పీకర్) శ్రీ తమ్మినేని సీతారాంగారు మరియు మాజీ కేంద్ర మంత్రివర్యులు శ్రీమతి కిల్లి కృపారాణిగారు, గౌ జడ్పి చైర్పర్సన్ శ్రీమతి విజయమ్మ గారు హాజరయారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టు నాయకులైన మన శిష్టకరణ ప్రముఖ నాయకులు, శిష్టకరణ కార్పొరేషన్ డైరక్టరు, సంఘసేవకులు శ్రీ సదాశివుని కృష్ణ గారిని ఘనంగా సన్మానించారు. వారికి హృదయ పూర్వక అభినందనలు తెలియజేద్దాం.



## మండల పరిపాలనాధికారి గా శ్రీ శివాజీ



విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండల పరిషత్ పరిపాలనా-ధికారిగా శ్రీ పాలవలస శివాజీ బాధ్యతలు చేపట్టినట్లు మండల పరిషత్ అధికారి శ్రీ సుబ్రహ్మణ్యం తెలిపారు. శ్రీ శివాజీ పుటిపెంట పంచాయతీ గ్రేడ్ వన్ కార్యనిర్వహణాధికారిగా పని చేసి దత్తిరాజేరు బదిలీ పై వచ్చారు.

## ట్రోఫీ గెలుచుకున్న శివ భార్గవ్ బృందం



వైజాగ్ గీతమ్ యూనివర్సిటీ గ్రౌండ్స్ లో ఇండియన్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ 27-11-2021 నుంచి 28-11-2021 వరకు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో శ్రీ సదాశివుని శివ భార్గవ్ (బీఎం, ఇండియన్ బ్యాంక్, తిరుపతి జోన్) జట్టు ట్రోఫీని గెలుచుకుంది. అతని జట్టు తిరుపతి 6 జట్లలో విజేతలుగా నిలిచింది, వాటిలో అమావరవతి, విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్ మరియు కరీంనగర్ ఉన్నాయి.

## శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి చేతుల మీదుగా శ్రీ శ్రీకాంత్ గారికి అవార్డు

శ్రీకాకుళం పట్టణంలో నృత్య అకాడెమీ నిర్వహిస్తున్న మన శిష్టకరణ ప్రముఖ నృత్య కళాకారులు, నాట్యగురువు శ్రీ రఘుపాత్రుని శ్రీకాంత్ గారు హైదరాబాదులో 24-10-2021 నాడు జరిగిన కార్యక్రమంలో శ్రీ రామానుజ త్రిదండి చినజీయర్ స్వామి వారి చేతులమీదుగా వెంపటి వెంకట్ అవార్డుని అందుకున్నందుకు అభినందనలు తెలుపుదాం. ఈ అవార్డు వీరు కరోనా సమయంలో శ్రీకాకుళంజిల్లాలో కూచిపూడి నృత్యాన్ని ఆదరణ తగ్గిపోకుండా ప్రోత్సహించినందులకు అందజేశారు.

## ప్రపంచ కూచిపూడి ఫెస్టివల్‌లో చి|| నిహారిక

24-10-2021న హైదరాబాద్‌లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో, చిన్న జీయర్ స్వామి సన్నిధిలో జరిగిన 2వ ప్రపంచ కూచిపూడి నృత్యోత్సవంలో పాల్గొన్నందుకు రాజానగరానికి చెందిన శ్రీ డబ్బిరు జానకిరామ్ గారి కుమార్తె డబ్బిరు నిహారిక కు లేఖ అభినందనలు తెలియజేస్తోంది.

చి. నిహారికను హెచ్‌హెచ్ శ్రీ చిన్న జీయర్ స్వామి గారి దివ్య హస్తాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు అందించారు. ఇది మనమందరం గర్వించదగ్గ విషయము



# కీర్తి కిరీటాలు

## శ్రీ భీమారావు నేషనల్ కౌన్సిల్ మెంబెర్ గా ఎన్నిక

శ్రీ రఘుపాత్రుని భీమారావు, భువనేశ్వర్ నేషనల్ కౌన్సిల్ మెంబెర్ కెమికల్ ఇంజనీరింగ్ డివిజన్ {ఐఈఐ}, 60000 ఓటర్లు మరియు 14 మంది అభ్యర్థులు లో ఎన్నుకోబడినారు. ఐక్యవేదిక లేఖ బృందం తరపున హృదయపూర్వక అభినందనలు.



## కూచిపూడి విజేతలు లాస్యశ్రీ, కావ్యశ్రీ



కూచిపూడి నృత్య ప్రదర్శనలో 1వ & 2వ స్థానాలు సాధించిన సోదరీమణులు మిస్ నాగ లాస్యశ్రీ & మిస్ నాగ కావ్యశ్రీ సాధించిన విజయాన్ని "లేఖ" సగర్వంగా పంచుకుంటుంది. ఈ కార్యక్రమం దసరా కార్యక్రమం వాయిదా పది, దీనిని 28 నవంబర్ 2021న హైదరాబాద్‌లోని అబిడ్స్‌లోని సరస్వతి భవన్‌లో జరిపారు. సుమారు 500 పాఠశాలలు పాల్గొన్నాయి. వారి డ్యాన్స్ టీచర్ శ్రీమతి స్వర్ణలత రెడ్డి దాదాపు 35 మంది విద్యార్థులకు క్లాసులు తీసుకుంటారు. లేఖ నుండి అమ్మాయిలకు శుభాకాంక్షలు!







మిస్ నాగ లాస్యశ్రీ

మిస్ నాగ కావ్యశ్రీ

## జానపద పురస్కారాన్ని అందుకున్న శ్రీ శ్రీధర్


28 11 2021 వ తేదీ ఆదివారం కళాభారతి ఫౌండేషన్ వారు మరియు మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం వారు, వీకోట రాగ శ్రీ దివ్య జ్ఞాన పాఠశాల నందు నిర్వహించిన జానపద కళాకారుల సమ్మేళనం లో చిత్తూరు జిల్లా జెడ్పీ చైర్మన్ శ్రీనివాస్ గారి చేతుల మీదుగా సన్మానం, జ్ఞాపికను, ప్రశంసాపత్రాన్ని శ్రీ అవిలాల శ్రీధర్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మాక్స్ అధినేత డా.దశరధ రెడ్డి గారు, డా.రఘుపతి గారు, రాష్ట్ర జానపద కార్యదర్శి రెడ్డప్ప గారు, నారాయణ స్వామి గారు, చిత్తూరు జిల్లా జానపద కళాకారుల కార్యదర్శి దేవానంద్ గారు, మహిళా కార్యదర్శి అమరావతి గారు, ప్రచార కార్యదర్శి చిరంజీవి గారు ఇంకా 120 మంది జానపద కళాకారులు పాల్గొన్నారు.




## కార్టూన్ ఎక్జిబిషన్ లో 'లాల్' కార్టూన్ ప్రదర్శన

26-11-2021న విజయవాడలోని ధ్రానా చౌక్ కార్టూన్ ఎగ్జిబిషన్‌లో విశాఖపట్నంలోని శ్రీ సదాశివుని లక్ష్మణరావు (LAL) కార్టూన్‌లు ప్రదర్శించబడ్డాయి.





# సంపాదకీయం

## పెద్దరికం

ఈ నెల కార్తీకం.. ఎంతో విశిష్టమైనది.. పండుగల తో ఇంటికి విచ్చేసిన పిల్ల పాపలతో సందడి, సందడి గా ఆనందంగా గడిచిపోయాయని లేఖ బృందం ఆశిస్తున్నది. ఈ సందర్భముగా మనము అందరూ పెద్దల ఆశీస్సులు పొందాము.

ఇంటిలో, కుటుంబము లో సంఘం, సంస్థ లో ఆయన పెద్దవారు పెద్దరికం అనేవి దేవుడు చూపే ఆశీస్సులు మరియు మార్గదర్శకాలు.

ఇంటికి పెద్దదిక్కు వుండాలి అంటారు.. ఎందుకంటే నాలుగు మంచి మాటలు చెప్పడానికి మరియు ఎవరైనా తప్పు చేస్తే ఖండించడానికి.. 'మాకు పెద్ద దిక్కే వద్దు, మంచి చెప్పే వాళ్లు వద్దు!' అని అంటే ఆ కుటుంబం ఎటుపోతుంది? కళ్లు గానక



ఊబిలోనికి కూరుకుపోతారు. ఇదే దుర్యోధనుని విషయంలో జరిగింది. దుర్యోధనునికి తల్లిదండ్రులు ప్రేమ వలన సుద్దులు చెప్పలేకపోయారు, విదురుడు మంత్రిత్వం వలన చెప్పలేక పోయాడు, భీష్ముడు పాపం తాత గారు, చనువు ఎక్కువ అయినా ఎన్నో సార్లు చెప్పి చూశాడు కానీ ఆయన్ని లెక్క చేయలేదు.. చివరికి సర్వం రాజ్యమే కూలిపోయింది.

పెద్దలు లేని సంసారం, కుటుంబం ఏమవుతుందో తెలుసుకోవాలి.

నూరుగురు కౌరవులు ఏమయినారో మనం గుర్తుంచుకోవాలి, ధర్మాన్ని చెప్పేవాడు ఒక్కడైనా వుండాలి, అదే ధృతరాష్ట్రుని గొప్పతనం.. ధృతరాష్ట్రుడు విదురుడ్ని ప్రక్కన బెట్టుకొన్నాడు, అందుకనే ఆయనకు శ్రీకృష్ణ విశ్వరూప దర్శనం లభించింది. అదే 'శకుని'ని దగ్గర పెట్టుకొన్న దుర్యోధనడు యొక్క స్థితి మనకు తెలుసు. దుర్మార్గుడైనా సరే ఓ మహాత్ముడ్ని, మంచి వాడ్ని చెంత పెట్టుకోవాలి..

మంచి చెప్పే వాళ్లను బ్రతిమలాడి కోనైనా తెచ్చుకోవాలి. "అయ్యా మీరు మార్గ నిర్దేశకులుగా ఉండండి, అధ్యక్షులుగా వుండండి, పెద్దలుగా వుండండి మాకు !" అని ప్రాధేయపడి వుంచుకోవాలి. పెద్దవాళ్లను వుంచుకున్నందువలన కుటుంబాలకు, సంస్థలకు, సభలకు గౌరవం లభిస్తుంది. చెడ్డవాళ్లను డబ్బులు ఇచ్చి అయినా వదిలించుకోవాలి అంటారు. రాజు చెడ్డవాడు అయినా మహా మంత్రి మంచివాడుగా, ధర్మం చెప్పేవాడుగా వుండాలి.. అప్పుడే ఆ రాజు, ప్రజలు పది కాలాలు పాటు చల్లగా వుంటారు.

ధర్మం చెప్పే పెద్దలు లేనందువలన లేదా చెప్పినా వినకపోవడం వలన సమాజం దెబ్బతింటుంది.

“అయ్యా శ్రీకృష్ణా! నేను ఏమి తప్పుజేసానని?” అని భీష్ముడు శ్రీకృష్ణుల వారిని అడుగుతాడు

"ఓ తప్పు జరిగేచోట పెద్దలు వుండటమే తప్పు" అని అంటాడు. ఓ తప్పును చూస్తూ ఖండించకుండా, అక్కడ నుంచి వెళ్లిపోకుండా మౌనం వహించి చూస్తూ వుండటమే భీష్ముడు చేసిన తప్పు.

ద్రౌపది వస్త్రాపహరణం సమయంలో భీష్ముడు ఏమీ చేయలేక అక్కడే వుండిపోయాడు.. అదే విదురుడు చూడకుండా వెళ్లిపోయినాడు..


కావున పెద్దలు ఓ తప్పు జరిగిన చోట వుంటే ఆ పాపం వారి ఖాతాలో కూడా వేస్తారు. అందువలన చెప్పిన మాట విననప్పుడు పెద్దలు ఆ స్థలం నుంచి వెళ్లిపోతారు.. ఇది విజ్ఞులు చేసే పని. ఎవరైనా తప్పు చేస్తుంటే వారికి చెప్పి సరిదిద్దాలి.. వారు మాట వినకపోతే అక్కడ ఒక్క క్షణం కూడా ఉండకూడదు..

సర్వే శిష్టకరణ జనాః సుఖినోభవంతు

*- జె. వి. చంద్రబాబు*

# ముఖాముఖీ

## దేశమంతటా వ్యాపించిన ప్రతిభ



గత సంవత్సరాల మరొక శిష్టకరణం పత్రికను పరిచయం చేయడం మరియు దాని వ్యవస్థాపకుడు & ప్రచురణకర్తను ప్రశంసించడం లేఖ నిజంగా సంతోషిస్తున్నది. ఐక్యవేదిక విజయనగరం శిష్టకరణం అసోసియేషన్ తరపున 2006 నుండి పెద్దలు,సీనియర్ నాయకులు తన ఉత్సాహం మరియు శక్తితో ప్రత్యేక నెలవారీ పత్రిక, శిష్ట ప్రతిభ (స్పిరిట్ ఆఫ్ మెరిట్)ను ప్రచురిస్తున్నారని తెలిసి ఐక్యవేదిక బృందం ఆశ్చర్యపోయింది. శ్రీ దధిరావు సత్యమూర్తి గారు తన 80+ వయస్సును పట్టించుకోకుండా శిష్ట ప్రతిభను ప్రారంభించినప్పటి నుండి అవిశ్రాంతంగా మోస్తున్నారు. ఇపుడు మనం మిగతా విషయాలు ఆయన నుండి తెలుసుకుందాం.




### దధిరావు సత్యమూర్తి

తండ్రి: దివంగత దధిరావు నర్సింహమూర్తి పట్నాయక్

తల్లి: దివంగత డబ్బిరు నాగేశ్వరమ్మ

స్వస్థలం: అల్లిపురం, విశాఖపట్నం

***దయచేసి మీ గురించి మా పాఠకులకు చెప్పండి***

మాది విశాఖపట్నం లో అల్లిపురం. నేను గ్రాడ్యుయేషన్‌ను కాకినాడలోని పి. ఆర్. ప్రభుత్వ కళాశాలలో చదివాను. గ్రాడ్యుయేషన్ తర్వాత, నేను డిప్యూటీ తహశీల్దార్‌గా ఆంధ్రప్రదేశ్ స్టేట్ సర్వీస్‌లో చేరాను. తహశీల్దార్‌గా పదోన్నతి పొంది విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో పనిచేశాను. వంశధార ప్రాజెక్టు కోసం భూసేకరణ అసైన్‌మెంట్‌తో డిప్యూటీ కలెక్టర్ అయ్యాను. నేను స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొంది ప్రకాశం జిల్లాకు జిల్లా రెవెన్యూ అధికారిగా పనిచేశాను. గుంటూరులో చిన్న పొదుపు శాఖ డిప్యూటీ కమిషనర్‌గా 1998లో పదవీ విరమణ చేశాను.

***మీరు కమ్యూనిటీ సేవల్లోకి ఎలా ప్రవేశించారు?***

మన సమాజాన్ని పీడిస్తున్న అనేక సమస్యలు నేను చూశానువెనుకబడిన తరగతుల జాబితాలో మన సంఘాన్ని చేర్చాలని నేను రాష్ట్రంపై ఒత్తిడి తెచ్చాను. చివరికి అనుకున్నది 2009 లో సాధించాము.

***పత్రికని తేవాలని మీకు ఎందుకనిపించింది?***

సమాచారాన్ని వ్యాప్తి చేయడంలో కమ్యూనికేషన్ చాలా కీలక పాత్ర పోషిస్తుంది.ఆ రోజుల్లో ప్రింటెడ్ కాపీలు తప్ప మాకు వేరే కమ్యూనికేషన్ లేదు. తదనుగుణంగా, నేను అఖిల భారత శిష్టకరణం సంఘం అధ్యక్షుడిగా ఉంటూ కమ్యూనిటీ పత్రికను ప్రారంభించాలని తీర్మానం చేశాను.నేను తెలుగులో నెలవారీ పత్రికని శిష్ట ప్రతిభ ప్రారంభించాను మరియు పోస్ట్ ద్వారా పంపడం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న సంఘం సభ్యులందరికీ సమాచారాన్ని వ్యాప్తి చేయడం ప్రారంభించాను. డబ్బులు ఉన్నా లేకున్నా ప్రింటింగ్ పోస్టింగ్ ఆగేది కాదు. మంచి ఆదరణ పొందిన మాసపత్రిక దీని గురించి ఈ తరం వారికి తెలియదు. ఇపుడు లేఖ అందరితో ఈ విషయం చెప్పడం నాకు చాలా సంతోషంగా ఉంది

**మీరు మన సంఘాల కి ఏదైనా సందేశం ఇవ్వాలనుకుంటున్నారా?**

శిష్టకరణం సంఘం అత్యంత అధునాతన కులం. యువత తమ సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించేందుకు ప్రయత్నించాలి.

***లేఖ గురించి మీ మాటల్లో....***

శిష్టకరణ లేఖ మరియు వెబ్‌సైట్ శిష్టకరణాల గురించి విలువైన సమాచారాన్ని అందించడంలో అద్భుతమైనవి. వార్తాలేఖను సకాలంలో మరియు క్రమం తప్పకుండా తీసుకురావడంలో బాధ నాకు తెలుసు. మన సంఘం మైనర్ కమ్యూనిటీ మరియు మన ప్రజలు ఈ సువర్ణావకాశాన్ని ఉపయోగించుకోవాలి మరియు దాని వెనుక ఉన్న బృందాన్ని ప్రోత్సహించాలి.

ఎన్ జీవోల ఉద్యమం మరియు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలో ఎన్ జీవోహోమ్స్, రెవెన్యూ గృహాల నిర్మాణంలో పాల్గొంటూ, శ్రీ దధిరావు సత్యమూర్తి గారు మన శిష్టకరణం సమాజానికి సమానంగా సేవ చేసారు. ఇలాంటి మహోన్నత వ్యక్తి మన శిష్టకరణాల్లో ఉండటమే మన అదృష్టం గా గర్విస్తూ, సమాజానికి ఆయన చేస్తున్న సేవలను కొనసాగించడానికి ఆయనకు మంచి ఆరోగ్యం మరియు శక్తిని అందించాలని లేఖ ఆకాంక్షిస్తుంది.

ఇమెయిల్: satyamurty.dadhirao@gmail.com మరియు మొబైల్ 9573334790.

*ముఖాముఖీ -సదాశివుని లక్ష్మణరావు ,జె.వి.చంద్రబాబు*

*సంకలనం-మంత్రి నర్సింహారావు*


శిష్ట ప్రతిభ
SPIRIT OF MERIT
N.K.Babu
Document Writer
Documentation Centre
Cell : 94403 43479
N.G.O's Home
Near : Sub Registrar Office
VIZIANAGARAM - 1

# బహిరంగ వేదిక

## ‘ధర్మం కోసమే ఆలోచించండి’

హరిబాబు గారి ప్రకటన, ‘ధర్మం కోసమే ఆలోచించండి’ రెచ్చగొట్టడం వల్ల నేను ఇప్పటికే విద్యావేత్తగా జీవిస్తున్నాను మరియు సహిస్తున్నాను. మా పిల్లలకు హిందూ ధర్మం గురించి, సనాతన ధర్మం గురించి ఏమీ తెలియదు. శ్రీ హరిబాబు హిందువులుగా మన జీవనశైలిలోని వాస్తవాలను చాలా అద్భుతంగా కేంద్రీకరించారు, నేను ఉపాధ్యాయుడిగా నేను ఏమి చేస్తున్నానో మరియు సనాతన ధర్మాన్ని వారి పిల్లల మనస్సులలో నాటడానికి తల్లిదండ్రులు ఏమి చేస్తున్నారో వ్యక్తీకరించవలసి వచ్చింది.

నా వంతుగా, మేము ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో తిలక్ భారతి స్కూల్ బ్యానర్‌లో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను నడుపుతున్నాము. విద్యా ప్రారంభం సంస్కార్‌తో చిన్న పసిబిడ్డల ప్రారంభకులకు పాఠశాల విద్యను ప్రారంభించే ఏకైక పాఠశాల మాది. మేము గణేష్ చతుర్థి, జన్మాష్టమి, దశరా, దీపావళి మొదలైన అన్ని హిందూ పండుగలను పాటిస్తాము మరియు ప్రచారం చేస్తాము. మేము పాఠశాలలో విద్యార్థులు మరియు సిబ్బందితో సరస్వతీ పూజను నిర్వహిస్తాము. మేము ప్రార్థనల కోసం శ్లోకాలు మరియు స్తుతిలను బోధిస్తాము; రామాయణం, మహాభారతం మరియు భగవద్గీత శ్లోకాల ఆధారంగా పోటీలను నిర్వహించండి. 'గాయత్రీ పరివార్' నిర్వహించే 'భారతీయ సంస్కృతి పరీక్షల'లో మా విద్యార్థులు ఎక్కువగా పాల్గొంటున్నారు. మేము క్లాస్-III నుండి సంస్కృతం బోధిస్తాము, అయితే సూచించిన సిలబస్ క్లాస్-VI నుండి. కానీ మరింత ప్రభావవంతంగా ఉండటానికి, మేము ఈ కార్యకలాపాలన్నింటినీ సిలబస్ మరియు పాఠ్యాంశాల ప్రధాన స్రవంతిలో చేర్చాలి, అందువల్ల విద్యావంతులను చేయడానికి ప్రయత్నిస్తున్నాము.



సెమినార్లు మరియు వర్క్‌షాప్‌ల ద్వారా తల్లిదండ్రులు దీనిపై సహాయం చేయవచ్చు.

అయితే, మనం సముద్రంలో ఒక చుక్క మాత్రమే...

*-రాజకుమారి పాత్రో.*



సరస్వతీ పూజ – యా కుందేడు తుషారహార్ధవాలా యా శుభ్రవస్త్రాన్వితా



విద్యారంభ సంస్కార్ చిన్న పిల్లల కోసం




ఇన్వెస్టిచర్ వేడుక- కాన్వకేషన్ డే

## ప్రపంచ న్యూమోనియా దినం సందర్భంగా అవగాహన సందేశం

ప్రపంచవ్యాప్తంగా కరోనా కరాళ నృత్యం చేస్తున్న సమయంలో నిమోనియా వ్యాధిని త్వరగా గుర్తించి నివారించే అవసరం ఎంతైనా ఉంది.ఈ వ్యాధి ముఖ్యంగా ఐదు సంవత్సరముల లోపు చిన్నారులకు మరియు 60 సంవత్సరాలు పైబడిన వారిలో ప్రాణాంతకమైన ఊపిరితిత్తులకు వచ్చే వ్యాధి. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రతియేటా 450 మిలియన్ అనగా 45 కోట్లు మంది ఈ వ్యాధిని పడుతున్నారు. అందులో నాలుగు మిలియన్ల మంది ప్రజలు మరణిస్తున్నారు. ఈ వ్యాధి పరిస్థితి కోవిడ్ కారణంగా మరింత దిగజారింది. మరణించిన వారు ఎక్కువ శాతం నిమోనియా తోనే జరుగును. దీనికి ఇంత ప్రమాదకరమైన వ్యాధి కి నివారణ వ్యాక్సిన్ ఇవ్వడమే.

ఊపిరితిత్తుల్లో గల ఆల్ అల్ అనే గదులలో అన్ని గదులు గాలితో నిండడానికి బదులు వైరస్ తో కూడిన ద్రవపదార్థము చేరడం వలన మనం గాలి పీల్చుకోవడం కష్టతరం, అవడమే కాకుండా ఆ గాలిలో ఆక్సిజన్ శాతం తగ్గును, దీని వలన ఊపిరి తీసుకోవడం కష్టంగా ఉండడం కాక దగ్గు జ్వరము ఆయాసము మొదలగునవి వచ్చును.

కారణాలు ఏమనగా - నిమోనియా పలురకాలైన అంటువ్యాధి రకాలైన బాక్టీరియాలు, వైరస్, వలన వస్తుంది మరియు సమాజంలో ఇతర వ్యక్తులు నుండి ఒక హాస్పిటల్ ద్వారా గాని, ఇతర కారణాల ద్వారా గానీ, శరీరంలో ప్రారంభమగును.

మరి కారకాలు ఏమనగా - సాధారణంగా ఇది ఏ వయసులోనైనా రావచ్చు మరియు ఇది రెండు సంవత్సరములు పైబడి 45 సంవత్సరాలు దాటిన వారికి హైరిస్క్ క్యాటగిరీలు అంటారు. ఇతర వ్యాధులతో బాధపడేవారు, స్టెరాయిడ్స్ మరియు క్యాన్సర్ మందులు వాడిన వారు, తక్కువ రోగనిరోధక శక్తి కలిగిన వారు, ఆస్తమా, మధుమేహం, గుండె వ్యాధులు, వంటివి కలిగినవారు మద్యపానం ధూమపానం చేసేవారు, ఎలర్జీ కారకాలైన కాలుష్యము, కెమికల్, పొగల బారిన పడుతున్న వారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ.

వ్యాధి లక్షణాలు ఏమనగా దగ్గినప్పుడు ఆకుపచ్చ లేదా పసుపు రంగులో కళ్లె పడటం, గుండె వేగము, శ్వాస వేగం పెరగడం, జ్వరం రావడము, చలి రావడము, నీరసము, ఒళ్ళు నొప్పులు, ఆయాసము, చాతి నొప్పి, తలనొప్పి వాంతులు అవ్వడం, కుదురుగా ఉండలేకపోవడం, ఊపిరి అందకపోవడం.

నిర్ధారణ పరీక్షలు ఏమనగా - కొన్ని రకాల రక్త పరీక్షలు, ఊపిరితిత్తుల ఎక్స్రే, సిటీ స్కాన్, పల్స్ ఆక్సీ మీటర్ ద్వారా ఆక్సిజన్ శాతం, కళ్లె పరీక్ష మరియు కల్లె కల్చరు, ఊపిరితిత్తుల నుండి నీటి ద్వారా తీసిన ద్రవపదార్థము పరీక్షించడం.

నివారణ మరియు చికిత్స ఏమనగా - యాంటీబయాటిక్స్ వాడటం, యాంటీవైరల్ డ్రగ్స్ దగ్గు మందు, చిన్నారులకు వయసు మళ్ళిన వారికి ఏడాదికి ఒకసారి ఇన్ఫ్లూయెంజా వ్యాక్సిన్ ఇవ్వడము, మద్యపానము మరియు ధూమపానము నిషేదము, వ్యాధి వచ్చిన వారికి దూరంగా ఉండటం, జలుబు లేదా ఇతర వ్యాధులు తగ్గేందుకు చికిత్స తీసుకోవడం, ఆస్తమా బ్రాంకైటిస్ ఉన్నవారిలో ఉన్నవారు వాటిని నియంత్రించడం, తేలికపాటి వ్యాయామాలు చేయడం, పోషకాలు ఉండేలా సమతుల ఆహారం తీసుకొనడం ద్వారా వ్యాధినిరోధకశక్తి పెరుగును, పరిసరాలు వ్యక్తిగత పరిశుభ్రత, ప్రాథమిక దశలోనే ఈ వ్యాధిని గుర్తించి వైద్యుని సంప్రదించాలి.



కొవిడ్ కారణంగా వచ్చిన సెకండరీ ఇన్ఫెక్షన్ గా వచ్చిన నిమోనియా అనేకమందిని మరణించినట్లు చేసింది. నిమోనియా వచ్చినప్పుడు కొన్ని కాంప్లికేషన్స్ వస్తాయి. అవి ఏవనగా పక్షవాతము, రక్తపోటు పడిపోవడం, రక్తానికి ఇన్ఫెక్షన్ సోకి అది విషపూరితంగా మారడం, మెదడు పై దుష్ప్రభావం, మూత్రపిండాల పనితీరులో తేడా రావడం, మొదలగునవి

*- డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు*

*ది పీ ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్*

*విశాఖ శాఖ*

# ఆలంబన క్షేత్రం

## సేవే మార్గం సేవే దైవం

ఎవరైనా తన అభిమానానికి ముగ్దున్ని చేసి, అంతటి ఆప్యాయతలు పంచగల మా విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం ఉపాధ్యక్షులు శ్రీ మూర్తి పట్నాయక్ గారు తన మనుమరాలు చిరంజీవి సింధూర పుట్టినరోజు పురస్కరించుకొని ఉదయం 9 గంటలకు కేర్ అండ్ లవ్లీ ఫౌండేషన్ మాధవధార లో శ్రీమతి నాగమణి గారి ఆధ్వర్యంలో దివ్యాంగులకి పసి హృదయాలకి వెలుగు కిరణాలను ప్రసరింప చేయాలని సంకల్ప సిద్ధితో తనకు ఉండే శక్తి మేరకు నిత్యా వసర సరుకులు, సంఘం ఉపాధ్యక్షులు శ్రీ మూర్తి పట్నాయక్ గారు అందజేశారు.

అలాగే మరో మహిళా నాయకులు శ్రీమతి వప్పంగి రమామని శ్రీధర్ గారు పళ్ళు, ఫలముల తో, శ్రీ పి శివాజీ పట్నాయక్ గారు ఛాక్లెట్స్ బిస్కట్స్ పిల్లలకు అందజేశారు. బుద్ధిని ప్రేరేపించే విద్యా వివేకాలకు బుద్ధి వికాసానికీ వెలుగే ఈ పిల్లల భవిష్యత్తు మంచి స్పూర్తిదాయకంగా వెలుగొందాలని విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం సేవలకు ప్రతి రూపంగా సేవా భావనలు కలిగేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని హృదయపూర్వకంగా కోరుతున్నాను.

ఈ కార్యక్రమంలో శ్రీ బలివాడ అప్పల నరసయ్య గారు, బలివాడ హరిబాబు గారు, పొట్నూరు మూర్తి పట్నాయక్ గారు, పొట్నూరు శివాజీ పట్నాయక్ గారు, కూరాడ పావని గారు, ఒప్పంగి రమణిగారు, శ్రీధర్ గారు, శేఖర్మంత్రి మోహన్ రావు గారు, పట్నాయక్ని ఉదయ భాస్కర్ గారు, బాసూరి శ్రీనివాస్ గారు మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులందరికీ బ్రేక్ఫాస్ట్ కూడా ఏర్పాటు చేసిన *శ్రీ మూర్తి పట్నాయక్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు.

*- ప్రధాన కార్యదర్శి, విశాఖ శిష్టకరణ సేవా సంఘం కంచరపాలెం*




## స్వచ్ఛంద సేవ సంస్థ లకు నిత్యావసరాల వితరణ

నెహ్రూ జయంతి సందర్భంగా 14-11-2021 నాడు శ్రీకాకుళం నారాయణ స్కూల్ విద్యార్థులు ప్రిన్సిపాల్ శ్రీ బేహారా భాస్కర రావు గారి ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద సంస్థలకు బియ్యం మరియు నిత్యావసర సరుకులు కొంత ఆర్థిక సహాయం పంపిణీ చేశారు. అనాథ, మానసిక వికలాంగులకు మరియు వృద్ధులకు చేదోడుగా విద్యార్థులు వారి తలిదండ్రులు/సంరక్షకులు సహకరించడం హర్షణీయమని వారికి పేరు పేరునా స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ బెహరా భాస్కర రావు గారు ధన్యవాదాలు తెలియచేస్తూ భవిషత్ లో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోర్డినేటర్ భావన, శ్రీధర్ మరియు ఉపాధ్యాయుల బృందం స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



## శిష్టకరణాలకు కేరీర్ హెల్ప్ గ్రూప్



శిష్టకరణ ఉద్యోగార్థులు.. ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నవారు.. తమ కెరీర్ ని నిర్మించు కోవాలని కోరుకునే యువతీ యువకులు హైదరాబాదుకి చెందిన శ్రీ పట్నాయకుని గౌరిప్రసాద్ గారు ప్రారంభించిన ఈ వాట్సాప్ గ్రూపులో జాయిన్ కావచ్చు. ఈ గ్రూపులో వివిధ సంస్థల ఉద్యోగ ప్రకటనలు పోస్టుచేయడం జరుగుతుంది. వివరాలకు గ్రూప్ అడ్మిన్ శ్రీ గౌరీప్రసాద్ పట్నాయకుని 7799099663 కాంటాక్ట్ చేయగలరు.

https://chat.whatsapp.com/Dm9CRftUXtv6WO7jF5lGSr

## ఉచిత వైద్య శిబిరం

మన శిష్ట కరణ బంధువు డాక్టర్ బండారులంక వెంకటేష్, MD, గారు పెడన పరిసర ప్రాంతాల ప్రజలకు మంచి చేయాలని ఉచిత వైద్య శిబిరం ఆదివారం ది 14/11/21 న ఉ..9:00 నుండి 2:00 వరకు ఏర్పాటు చేసి ఉచిత సేవలు ను అందించారు

*- శ్రీనివాస్ వీణం*



# ఆలంబన క్షేత్రం

## కుట్టు మెషీన్ తో చేయూత

13-11-2021 నాడు విజయవాడలో మన కృష్ణా జిల్లా శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ గుమ్మ ఉమాశంకర్ పట్నాయక్ గారి సౌజన్యంతో ఉపాథి నిమిత్తం కుట్టుమిషను, దానికి సంబంధించిన సామగ్రిని మన శిష్టకరణ మహిళయైన దీప్తిమహంతి కనకమహలక్ష్మి గారికి ఆంధ్రప్రదేశ్ శిష్టకరణం సంఘం ప్రథమ ఉపాధ్యక్షులు శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ గారి సమక్షం లో అందచేయటం జరిగినది.



## పుస్తకములు మరియు స్టేషనరీ పంపిణి

శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి శ్రీమతి కీర్తి పట్నాయక్ మాట్లాడుతూ, మా సంస్థ ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద బలహీన బడుగు వర్గాల ప్రజలకు చేస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాల్లో భాగంగా నవంబర్ 14 జవహర్ లాల్ నెహ్రూజీ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం లాగే అక్షరశ్యామల పేరు మీద 100 మంది పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు పెన్నులు జామిట్రీ బాక్సులు అందజేయడం జరిగింది, అన్నారు. ఆ కార్యక్రమం లో భాగంగా 12-11-21న బాగా చదువుతున్న పేద విద్యార్థులకు వారి అమ్మగారు శ్యామల దేవి పేరుతో నోట్ పుస్తకాలు పెన్నులు చాక్లెట్స్ మొదలగునవి మురళినగర్ ప్రాధమిక పాఠశాలలో ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ ఏ ఎస్ నాయుడు గారు, శ్రీమతి లక్ష్మీరెడ్డి గారు, వాకర్ మహిళా గవర్నర్, ప్రధానోపాధ్యాయులు వసంతకుమారి, అన్ని తరగతుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## వరద బాధితులకు సహాయం

25 11 2021 వ తేదీ గురువారం ఇటీవల కురిసిన వర్షాలకు అతలాకుతలమైన తిరుచానూర్ నక్కల కాలనీవాసులకు భారత్ వికాస్ పరిషత్ మరియు సేవా భారతి సంయుక్తంగా 300 మందికి వెజిటబుల్ రైస్ మరియు పెరుగు పచ్చడి అందించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు దాతలుగా శ్రీ అవిలాల శ్రీధర్ మరియు అతని మిత్రుడు శ్రీ చంద్రశేఖర్, గారి సహకారంతో ఈ కార్యక్రమం జరిగినది.

అలాగే, రాయల్ చెరువు ఘటన వల్ల ముంపుకు గురైన గ్రామస్తులు మరియు లోతట్టు గ్రామాల ప్రజలు గుట్టలపై తలదాచుకున్న వారికి ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తల తో భోజనం అందించిన కార్యక్రమంలో శ్రీ అవిలాల శ్రీధర్ పాల్గొన్నారు.



## శిష్టకరణం హెల్పింగ్ హ్యాండ్స్ సహాయం

తనకి ఆధారమయిన వారి కుమారుడు స్వర్గస్థులవటంతో, పింఛన్ తోనే జీవనాన్ని సాగిస్తున్న రమాదేవి గారికి, శిష్టకరణం హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ వారి చొరవతో సేవా మూర్తుల ఆర్థిక సహాయం 13212 /- ను గ్రూప్ బంధువుల సమక్షంలో విజయనగరం అయ్యన్నపేట జంక్షన్, మదర్ థెరిస్సా కిడ్స్ స్కూల్ నందు అందజెయ్యడం జరిగింది.

అలాగే, 3 నెలల నుండి నిలిపివేసిన ఫించన్ ఈ నెల నుండి ఆమెకు వస్తుందనే వార్త సంతోషకరమయినది.

అనంతరం మహిళలకు ప్రాధాన్యతను ఇస్తే మరింత ప్రగతి పథం లో ముందుకు వెళ్తుందని ఉద్దేశ్యం తో ఉమా మహేశ్వర రావు పక్కి మరియు శ్రీ త్యాడ ప్రసాద్ గారి సౌజన్యం తో... శ్రీమతి సంజుక్త పట్నాయక్ గారికి (గ్రూప్ అడ్మిన్), శ్రీమతి బలివాడ లక్ష్మి గారికి, శ్రీమతి బెహరా విజయ గారికి శాలువాతో గౌరవంగా సత్కరించి చీరను కానుక గా అందించారు.

ఈ కార్యక్రమం లో పట్నాయకుని ప్రసాద్ గారు, శ్రీ జీవీర్ మూర్తి గారు, శ్రీ వాండ్రంగి తిరుమల రావు గారు, శ్రీ జి. ఎల్ వీ . రమణ మూర్తి గారు, పట్నాయకుని శ్రీ రామ్మూర్తి గారు, శ్రీ బెహరా కేశవ రావు గారు ఆర్ .రమేష్ తదితరులు కూడా పాల్గొన్నారు.




## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి.

SOLEN PHARMACEUTICALS Enriching lives......

సంప్రదించండి : 8074800939





### శిష్టకరణం విద్యార్థుల కోసం ఉపకార వేతనాలు



శ్రీ కరకవలస సీతారామ మూర్తి పట్నాయక్ & శ్రీమతి కరకవలస నవనీతం స్కాలర్‌షిప్

శ్రీ వురిటి వెంకట రమణ & శ్రీమతి వురిటి గిరిజ స్కాలర్‌షిప్

- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.

దయచేసి దీని గురుంచి అందరికి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.

సంప్రదించండి : Ge.kravi@gmail.com లేదా 9652233372.

# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

## శిష్టకరణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు

28-11-2021 ఆదివారం నాడు హైదరాబాదులో ఘనంగా జరిగిన శిష్టకరణ సంక్షేమ సంఘం - హైదరాబాదు వారి ఆధ్వర్యంలో కార్తిక వనభోజనకార్యక్రమం మరియు దశమ వార్షికోత్సవ సందర్భంగా శిష్టకరణ ఐక్యవేదిక 2020 సావనీర్ ఆవిష్కరణ కార్యక్రమం.

శ్రీ డబ్బీరు వెంకటకృష్ణారావు గారి ఆధ్వర్యంలో 28-11-2021 నాడు భెల్ గార్డెన్స్ లో కార్తీకవనభోజనాలు మరియు ఐక్యవేదిక 2020 సావనీర్ ఆవిష్కరణ ఘనంగా జరిగాయి. సుమారు వెయ్యిమంది శిష్టకరణబంధువులు హాజరైన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ తెలంగాణా రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ శ్రీ వకులాభరణం కృష్ణమోహన్ గారు హాజరయి తమ అమూల్యమైన సందేశాన్ని అందించారు.ఆత్మీయఅతిథిగా ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావుగారు హాజరయిన ఈ కార్యక్రమానికి భువనేశ్వర్ నుంచి శ్రీ యమ్ వి యస్ పట్నాయక్ గారు, పెడన నుంచి శ్రీ శ్రీనివాస్ గారు, మచిలీపట్నంనుంచి శ్రీ అక్కుమహంతిరాజాగారు, విజయవాడనుంచి శ్రీ గుమ్మా ఉమాశంకర్ పట్నాయక్ గారు, తిరుపతి నుంచి శ్రీ రమణ గారు, గాజువాకనుంచి శ్రీ బగ్గాంకూర్మారావు, శ్రీఫణీంద్ర, శ్రీ యమ్ సత్యన్నారాయణగార్లు, కంచరపాలెంనుంచి శ్రీ బలివాడ హరిబాబుగారు, విశాఖపట్నంనుంచి శ్రీ సదాశివుని లక్ష్మణరావు గారు, తదితరులు హాజరయారు.

విశిష్టఅతిథులు శ్రీ చక్రధర్ గారు, వైస్ ప్రెసిడెంట్, యాక్సిస్ బ్యాంకు, శ్రీ రఘుపాత్రునిమల్లేశ్వరరావు,సచివాలయంప్రధానఅధికారి, శ్రీ కె హెచ్ పట్నాయక్, సిజియమ్, కెనరాబ్యాంకు, శ్రీ త్రినాధరావు, ఏజియమ్, యూనియన్ బ్యాంకు తదితరులు హాజరయారు. శిష్టకరణంలేఖ టీమ్ శ్రీ దశమంత్రినరేష్, శ్రీ మంత్రినరసింహారావు, శ్రీ జే వి చంద్రబాబు, శ్రీ డబ్బీరు.చంద్రమౌళి పట్నాయక్, శ్రీ శేఖరమంత్రి నరహరినాథ్ గార్లు పాల్గొని సాదరంగా స్వాగతం పలికారు.

శిష్టకరణసంక్షేమసంఘం కార్యవర్గం శ్రీ బర్లి విజయకుమార్, శ్రీ డొంకాడ అనంతప్రసాద్, శ్రీమతి సత్యలక్ష్మి, శ్రీ కొట్టక్కి వెంకటేశ్వరరావు, శ్రీ ప్రతాప్, శ్రీ పార్థసారధి, శ్రీ దుర్గాప్రసాద్, శ్రీ తిరుపతిరావు, శ్రీ అల్లువాడహరికిషోర్, శ్రీ పి డి యస్ పట్నాయక్ గార్లు తదితరుల ఆధ్వర్యంలో చక్కగా నిర్వహించబడినది. వారందరికి కృతజ్ఞతాభివందనాలు.

1) నెల్లూరు ఆనందయ్యగారి కరోనామందును ఉచితంగా పంపిణీచేయడం జరిగినది

2) మొదటిడోసు, రెండవడోసు కరోనా వాక్సీను వేసుకోనివారికి టీకాలు ఉచితంగా ఏర్పాటుచేయడం జరిగినది

3) పిల్లలకు, మహిళలకు ఆటలపోటీలు నిర్వహించడం జరిగినది

4) రాష్ట్రపతినుండి స్వర్ణకంకణగ్రహీత నర్తకులు శ్రీ సోమేశ్వర శర్మగారు సుందరకాండగానానికి తగుభంగిమలతో చక్కని నృత్యాన్ని ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు

5) వివాహపరిచయవేదిక వధూవరుల వివరాలను ప్రత్యేక కౌంటరు లో తీసుకోవడం జరిగినది

6) సభలో కూడా కొంతమంది తల్లిదండ్రులు వివాహాలకోసం వారి పిల్లల వివరాలు స్టేజిపైనుంచి అందరికి తెలియజేశారు

7) అతి ముఖ్యమైనదిగా నిరుద్యోగ శిష్టకరణాలయువకులకు ఉద్యోగాలలో తమవంతు సహాయం చేయడానికి పెద్దస్థాయిలో ఉన్న మన వారు శ్రీ చక్రధర్ గారు, శ్రీ రఘుపాత్రుని మల్లేశ్వరరావు గారు శ్రీ ఉమాశంకర్ గారు, శ్రీ యుజేయమ్ రావుగారు తదితరులు ముందుకువచ్చారు. ఇంతవరకు నలుగురు నిరుద్యోగులకు ఉద్యోగాలుకల్పించి ఆదుకున్నందుకు అందరూ కృతజ్ఞతలు తెలియజేశారు

8) ముఖ్యఅతిథుల ప్రసంగాలలో శిష్టకరణాల ఓబిసి సాధన దిశగా జరుగుతున్న ప్రయత్నాల గురించి.. ఓబిసిత్వరలో వస్తుందనే ఆశాజనకమైన వార్తలగురించి తెలిపారు.

ఉదయం టీ, టిఫిన్, మధ్యాహ్నభోజనం, సాయంత్రం స్నాక్స్,టీ ఏర్పాట్లు చక్కగా ఉన్నాయని హాజరయిన అందరూ తెలిపారు.

ఇంకా ఎందరో బంధువులు హాజరయారు..వారందరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

*- సదాశివుని లక్ష్మణరావు,*
*విశాఖపట్నం, 28-11-2021*













## ‘ శిష్టకరణ కేక’ కు విచ్చేసిన వారికి శ్రీ కృష్ణారావు గారి అభినందనలు



అందరి ఆదరాభిమానాలు తో మన వనభోజన, ఏ.బి ఎస్.ఐ.వి 2020 సావనీరు ఆవిష్కరణ కు ఒక్క "శిష్ట కరణ కేక" తో మన SWA కార్యవర్గ సభ్యులు పై ఉన్న అపార అభిమాన నమ్మకం తో అశేషంగా తరలి వచ్చిన మీ అందరి కి మనస్ఫూర్తిగా అభినందిస్తూ... దేశ వ్యాప్తంగా మన సమాజ ఉనికి ని కాపాడుతూ, కుల అభివృద్ధికి నిరంతరం కృషి చేయుటలో వెనుకాడనని, మనందరం పోరాటం చేస్తున్న ఓబిసి సాధనకై కేంద్ర ప్రభుత్వం తో నిరంతరం సంప్రదింపులు చేస్తూ, జాతీయ స్థాయిలో చేస్తున్న పోరాటం చివర స్థాయిలో చేర ఓబిసి విజ ఫలాలు అందు కొనుటకు మనమందరం సిద్ధం గా ఉండగలమని... తమ చిరు ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆ.ప్ర రాష్ట్ర శిష్ట కరణ సంఘం అధ్యక్షుడు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వర రావు గారి కి, శ్రీ సదాశివుని లక్ష్మణ రావు గారు, హరిబాబు గారు, ఫణీంద్ర గారూ, కుర్మారావు గారు, సత్యనారయణ గారు రమణ గారు తో పాటు తెలుగు రాష్ట్రాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన మహానుభావులందరికీ పేరు,పేరునా కృతజ్ఞతలు తెలయజేస్తు... పోరాటాన్ని ఉధృతం చేద్దాం... వర్గ విభేదాలు లేని నవ సమాజన్ని నిర్మాణం చేద్దాం... అని శ్రీ డీవీ కృష్ణ రావు గారు ఒక సందేశంలో ఆన్నారు.

## లేఖ బృందం అభినందనలు

గౌరవనీయులు పెద్దలు శ్రీ డబ్బీరు వెంకటకృష్ణారావు నాయకత్వములో 28-11.2-021 జరిగిన హైదరాబాద్ శిష్ట కరణ సంక్షేమ సంఘం కార్తీక సమారాధన దశమ వార్షికోత్సవ వేడుకలు చాలా ఘనంగా జరిగిన సందర్భముగా ప్రప్రథమంగా ఇంత ఘనంగా జరిపించిన శ్రీ డి వి కృష్ణారావు గార్కి మరియు వాళ్ళ మొత్తం సభ్యలందర్కి పేరుపేరున అభినందనలు. అలాగే ఈ కార్యక్రమానికి చాలా ప్రాంతాలనుండి వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేసిన మొత్తం మన శిష్ట కరణ నాయకులు లేఖ తరుపున అందరికీ అభినందనలు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## విశాఖ జిల్లా శిష్టకరణ సమావేశం

10-11-2021 బుధవారం ఉదయం విశాఖపట్నం జిల్లా శిష్టకరణ అసోసియేషన్ సమావేశం అల్లిపురం శిష్టకరణ కమ్యూనిటీ హాల్లో జరిగినది.

ఈ సందర్భంగా అనందపురం ప్రాంత శిష్ట కరణాల సేవ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ గారు, ఈ సమావేశానికి ఎన్ని బ్రాంచ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు హాజరు అయ్యారు, మన జిల్లా లో ఎన్ని బ్రాంచ్ లు ఉన్నాయి, ఎన్ని బ్రాంచ్ లు వచ్చాయి, తెలియవరచ వలెను అని కోరారు. ఓ.బి.సి. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో వచ్చి, మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం 56 బి.సి.కార్పొరేషన్ ల మంజూరుతో, మొత్తం 120 బీసీ కార్పొరేషన్లు అవుతున్నాయి, కాబట్టి, మన కులానికి, ప్రత్యేకంగా, ఏమి గుర్తింపు ఇవ్వలేదు. ముందు, బీసీ కులాల కి, రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ ఎలక్షన్ ముందు ఓ.బి.సి. ఇస్తున్నారు, దాని గురించి, ఎవరు ఎటువంటి సందేహం అవసరం లేదని, ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వానికి, నివేదిక అందజేయాలి అని అన్నారు.




## కమ్యూనిటీ భవనం కొరకు స్పీకర్ కి వినతి పత్రం

గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభపతి శ్రీ తమ్మినేని సీతారాం గారిని 12-11-2021 నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్, కె. వి. రమణమూర్తి ఆధ్వర్యంలో ఆమదాలవలస శిష్టకరణ సంఘ సభ్యులు, కమ్యూనిటీ భవన ఆవశ్యకతను వివరిస్తూ, నిర్మాణ స్థలం ఏర్పాటు గూర్చి ప్రభుత్వం నుండి మంజూరు చేయించమని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దానికి సభాపతి శ్రీ తమ్మినేని సీతారామ్ గారు సానుకూలంగా స్పందించి అతి త్వరలో స్థల మంజూరు చేసేందుకు అధికారులతో మాట్లాడి మంజూరు చేయిస్తానని అంగీకారం తెలిపిరి. ఈ కార్యక్రమము లో రాష్ట్ర శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్, కె. వి. రమణమూర్తి తో పాటు సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఆర్. చిరంజీవి, కె. వెంకటరమణ మూర్తి, సంఘ సభ్యులు కె. శ్రీనివాసరావు, పి. విజయ్, వి. వెంకటరమణ, ఎ. గజపతి రావు, బి. వి. ప్రసాదరావు, వి. సత్యనారాయణ, కె. సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శిష్టకరణం యువత నూతన కార్యవర్గం ఎన్నిక

శిష్టకరణం యువత ఆంధ్ర ప్రదేశ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది.

రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీ మానాపురం సురేష్ కుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా శ్రీమతి డబ్బీరు ప్రశాంతి గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రీ వేణుం వీరబాబు గారు మరియు శ్రీ సదాశివుని రవి గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా శ్రీ బెహరా రాజేష్ కుమార్ గారు, ఉప ప్రధాన కార్యదర్శి గా శ్రీ ఉరిటి సిద్దార్థ పట్నాయక్ గారు, మహిళా ఉపాధ్యక్షురాలుగా శ్రీమతి గర్భాం సంధ్యారాణి గారు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులుగా శ్రీ సదాశివుని రవి గారు, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుగా శ్రీ జక్కువ గోపీనాథ్ గారు, విజయనగరం జిల్లా ఇన్చార్జిగా శ్రీ మరువల్లి నగేష్ కుమార్ గారు, కాకినాడ అధ్యక్షునిగా శ్రీ రావు పల్లి రాజశేఖర్ గారు, చీరాలకు అధ్యక్షులుగా శ్రీ డొంకాడ రాంబాబు గారు, అనంతపురం జిల్లాకు శ్రీ సుందర గారి కుమార్ గారూ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.




## యువత ఆధ్వర్యంలో వార్షికోత్సవ కార్యక్రమం

రాష్ట్రంలో శిష్టకరణ కులస్తులమంతా ఐక్యంగా ఉండి ఎదురు చూస్తున్న ఓబీసీ ని సాధించుకుందామని శిష్టకరణ కోర్పొరేషన్ చైర్ పర్సన్ కె. అనూషపట్నాయక్ అన్నారు. ఆదివారం నవంబర్ 7న విశాఖపట్నం లో ఒ ఫంక్షన్ హాల్లో శిష్టకరణ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ వేడుక కార్యక్రమం లో ఆమె ప్రశాంగించారు. మన కులానికి కార్పొరేషన్ ఏర్పడటం ప్రతి ఒక్కరూ అదృష్టం గా భావించాలని ఆమె అన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ మాట్లాడుతూ. రాష్ట్రంలో శిష్టకరణ కులస్తులంతా ఐక్యమంత్యంగా ఉండేందుకు రాష్ట్ర స్థాయి నాయకులందరితో ఒక సమావేశం నిర్వహించాలని సూచించారు. ప్రతీ శిష్టకరణ నాయకుడు ఐక్యమత్యమే ప్రధానంగా పనిచేయాలని కోరారు. సభకు అధ్యక్షత వహించిన శిష్టకరణ సంఘ రాష్ట్ర అధ్యక్షులు మహంతి మాట్లాడుతూ భవిష్యత్ కార్యక్రమాలన్నీ యువతకు ప్రాధాన్యత నిచ్చి వారి ద్వారానే నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో యువత అధ్యక్షులు మనా పురం శిరీష, మహిళా అధ్యక్షురాలు డబ్బిరు ప్రశాంతి, శిష్టకరణ సంఘ రాష్ట్ర నాయకులు కె చంద్రమౌళి, సత్యారావు, ఎం. నరసింహామూర్తి, వీరుబాబు, రాజశేఖర్, సదాశివుని రవి, విఠల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ యువత నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## విశాఖ పౌర గ్రంధాలయం లో కవి సమ్మేళనం

విశాఖపట్నం, పౌర గ్రంథాలయంలో 18-11-2021 గురువారం నాడు సాయంత్రం విశాఖసాహితి మరియు సహృదయ సాహితి సంస్థల ఆధ్వర్యంలో కవి సమ్మేళనం జరిగింది. 54 వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారు మరియు ఇతరులు నిర్వహించగా అందరు కవులతోపాటు మన శిష్టకరణ కవులు శ్రీ వాడాడ చంద్రశేఖరరావు గారు వారు రాసిన గేయాన్ని వినిపించగా, శ్రీ వాడాడ సంతోష్ గారు మరియు శ్రీ సదాశివుని లక్ష్మణరావుగారు తమ కవితలు వినిపించారు.

అంతకు ముందు 17 నవంబర్ 2021 నాడు, శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారు కవి సమ్మేళనం లో విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రంథాలయ సంస్థ అధికారులు శ్రీ ప్రభాకర్ గారిని ఘనంగా సత్కరించారు.




## దశమ వార్షిక వివాహ పరిచయ పుస్తకావిష్కరణ

సీతమ్మధార శిష్టకరణం అసోసియేషన్, అధ్యక్షులు శ్రీ తుంబలి ప్రసాదరావు, మరియు జనరల్ సెక్రటరీ శ్రీ సాలూరు మోహనరావు వారి ఆధ్వర్యంలో దశమ వార్షిక వివాహ పరిచయ పుస్తకావిష్కరణ 22-11-2021 సోమవారంనాడు సాయంత్రం 5 గంకు విశాఖపట్నంలో టైకూన్ హోటల్ దరి బిల్డర్స్ అసోసియేషన్ హాల్ లో శ్రీ అల్లెన రమేష్ కుమార్ గారి చేతులమీదుగా జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీ బద్రిమహంతి వెంకట్రావు, శ్రీ BRM పాత్రో, శ్రీ GG ప్రభాకర్ దాస్ గారు విచ్చేసారు. శ్రీ అల్లెన రమేష్ గారు మాట్లాడుతూ సీతమ్మధార అసోసియేషన్ ప్రతీ సంవత్సరం ఎన్నో కార్యక్రమాలను చాలా ప్రతిష్ట గా చేస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమం అసోసియేషన్ కార్యవర్గం సభ్యుల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యమానికి హాజరైన వధూవరుల వివరాలందించిన తల్లిదండ్రులందరికీ వివాహపరిచయవేదిక పుస్తకాలను ఉచితంగా అందజేయడం జరిగింది. వారి అమూల్యమైన సలహాలను, అసోసియేషన్ కి విన్నవించారు..




## గంట్యాడ సంఘం కార్తీక సమారాధన

తే 21-11-2021దీ నాడు విజయనగరం జిల్లా గంట్యాడ మండల శిష్టకరణ సంఘం కార్తీకవనమహోత్సవం జరుపుకున్నారు. దీనికి ముఖ్య అతిదిగా శ్రీమతి కుప్పిలి కీర్తి పట్నాయక్ (దేవి విజ్ఞాన జ్యోతి చారటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు) ను ముఖ్య అతిదిగా ఆహ్వానించడం జరిగింది. ఆమెతో పాటు వారి పెదనాన్న గారు శ్రీ గొడబలోక మోహనరావు పట్నాయక్ గారిని కూడా ఆహ్వానించడం అయినది. మన సంఘం లో ఆర్దికంగా వెనుకబడిన మహిళలకు మరియు విద్యార్ధిని విద్యార్ధులకు తనవంతు సహకారాన్ని అందిస్తానని చెప్పడం అయినది. మహిళలు సమయం వ్రదా చేయకుండా చిన్నపాటి కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలని తెలియజేసారు. వారికి గంట్యాడ శిష్టకరణ సంఘం వారు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గత రెండు సంవత్సరం లలో కీర్తి శేషులు అయిన వారిని స్మరించి సంతాపం తెలియజేయడం అయినది. తదుపరి సంఘాన్ని ఉద్దేశించి పలువురు కుల పెద్దలు ఉపన్యసించిరి. ఈ మద్య కాలంలో



వివాహం చేసుకున్న నూతన వదూవరులను వేదిక పైకి ఆహ్వానించి దండలు మార్పించి పెద్దలు ఆశీర్వదించడం అయినది. ఈ కార్యక్రమంలో పిల్లలు పెద్దలకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిపి విజేతలకు బహుమతి ప్రధానం పెద్దలు చేతులు మీదగా అందించండం అయినది. (జిల్లా సంఘం కార్యదర్శి శ్రీ గౌరీశ్వరరావు గారు) నూతన కార్య వర్గాన్ని ఎంపిక చేసుకోవడం అయినది. ఈ నూతన కార్య వర్గాన్ని శిష్ట కరణ రాష్ట్ర ఉపాద్యక్షులు శ్రీ బగ్గాం సుదాకర్ పట్నాయక్ గారి ఆద్వర్యం లో నూతన కార్య వర్గం ప్రమాన స్వీకారం జరిగింది. పై కార్యక్రమాలు అన్నియు శ్రీ మానాపురం రమేష్, డబ్బీరు నాగరాజు, బగ్గాం శ్రీను, మానాపురం చిన శ్రీరామ్మూర్తి, బగ్గాం రామ జోగారావు గార్ల ఆద్వర్యం లో జరిపించడం అయినది.





**గంట్యాడ శిష్ట కరణ సంఘం నూతన కార్యవర్గం**

గౌరవ అద్యక్షులు: శ్రీ ఎమ్ పి గౌరీశ్వరరావు

అద్యక్షులు: మానాపురం రమేష్

ఉపాద్యక్షులు: బగ్గాం రామ జోగారావు

కార్యదర్శి: మానాపురం మురళీ దర్ (బాబి)

వర్కింగ్ సెక్రటరీ: డబ్బీరు ఈశ్వరరావు

జాయింట్ సెక్రటరీ: మానాపురం రత్నాజి

కోశాదికారి: బగ్గాం శ్రీను

ప్రచార కర్త: మానాపురం వేణు గోపాల స్వామి

**కార్యవర్గ సభ్యులు**

1. యస్. జగదీశ్వరరావు
2. బగ్గాం సతీష్ కుమార్
3. మేడపల్లి కుమార్
4. డబ్బీరు శ్రీదర్
5. మేడపల్లి కిశోర్

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## EWS సర్టిఫికెట్లపై కలెక్టర్ కు వినతి

EWS సర్టిఫికెట్లను శిష్టకరణాలకు జారీ చేయడం లో కొన్ని చోట్ల ఉన్న అడ్డంకులను తొలగించే లా పరిశీలించాలని విజయనగరం జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి ని ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ అనుషా పట్నాయక్ కోరారు. ప్రభుత్వ పరంగా అందుతున్న పథకాలు తమ కుల సభ్యులకు అందేలా చూడాలని కోరారు. అనూషా పట్నాయక్ అభ్యర్థన పై కలెక్టర్ సూర్య కుమారి సానుకూలంగా స్పందిస్తూ, పలు అంశాలను పరిశీలించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశం కలెక్టర్ ఛాంబర్ లో, కార్పొరేషన్ డైరెక్టర్లు పక్కి రామకృష్ణ, ఊటపల్లి రాధ,ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘము అధ్యక్షులు ఎస్.ఎన్.కే. మహంతి, ఉపాధ్యక్షులు జయతి ఉమా మహేశ్వరరావు, శశిధర్, నాగేంద్ర గార్ల సమక్షంలో జరిగింది.



## చిన్నగంగరేగువలస లో శ్రీ సత్యన్నారాయణవ్రతం మరియు వనభోజనాలు

తే 29-11-2021దీ, ఆఖరి కార్తీక సోమవారం రోజున, చిన్న గంగరేగు వలస లో, దివంగత పట్నాయకునీ ఫకీర్ దాస్ గారి , కుమారులు శ్రీ పీవీజీ రాజు, శ్రీ మురళీకృష్ణ, కుటుంబ సభ్యులు సహితముగా, వారి స్వగృహంలో రుద్ర అభిషేకము, సత్యనారాయణ వ్రతము, భక్తిశ్రద్ధలతో జరిపి, అనంతరం కోటి పామ్ రమా సత్యనారాయణ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో, ఉసిరిక, రావి చెట్ల కింద, గ్రామంలోని కుల బంధువులకు, కార్తీక్ భోజన విందు ఏర్పాటు చేసి, అందులో 10 మంది దంపతులకు, దంపత ఫల దానములు ఇచ్చి సత్కరించి, ఆనందోత్సవాలతో కార్యక్రమము జరుపు కొనిరి. సమారాధన ప్రాంగణము లో ఓ బి సి పై తాజా పరిస్థితి చర్చించడం ఐనది.



## జిల్లా పరిషత్ చైర్మన్ తో సమావేశం

విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ను శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ అనూషా పట్నాయక్, తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు గారిని సత్కరించారు. పలు సంక్షేమ కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమం లో శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ ఊటపల్లి రాధ, పక్కి రామకృష్ణ గారు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘ అధ్యక్షులు ఎస్. ఎన్. కే. మహంతి గారు, జయతి ఉమామహేశ్వర రావు, శశిధర్, ఉప్పంగి నాగేంద్ర, ఊటపల్లి గోవింద్ లు శిష్టకరణ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## చిత్రపటానికి పాలాభిషేకం

బి సీ కులాల జనగణన ను తాజాగా చేపట్టాలని కేంద్రాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తీర్మానించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియ జేస్తూ రాష్ట్ర శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవెలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ అనూష పట్నాయక్ కార్పొరేషన్ మెంబర్స్, వైకాపా పార్టీ శ్రేణులతో కలిసి, రాం నగర్ ఛైర్ పర్సన్ క్యాంపు కార్యాలయంలో, ఏపీ సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బీసీ మహిళలకు వస్త్రాలను, పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఛైర్ పర్సన్ అనూష ట్నాయక్, రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షులు ఎస్ ఎన్ కె మహంతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి బిసి పక్షపాతిగా తాజా జన గణనను కోరడం హర్ష నీయం అని, శిష్టకరణ కుల సబ్యులకు భవిష్యత్ లో మేలు జరుగుతుంది అని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.





## "పాలకొలను" ప్రత్యేక సంచిక విడుదల

శ్రీ మానాపురం సత్యనారాయణ, పాలకొల్లు గారి పాలకొలను వార్తాపత్రిక 18వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కవురు శ్రీనివాస్, పాలకొల్లు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు గార్ల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.





## శ్రీ యూ.జె.ఎం. రావు ను కలిసిన కృష్ణ జిల్లా సంఘం

25-11-2021 నాడు గౌ . శ్రీ యూ.జె.ఎం. రావు (ఎండి, అమరావతి మెట్రోరైల్ ప్రాజెక్టు విజయవాడ) గారు విజయవాడ విచ్చేసిన సందర్భంగా కృష్ణా జిల్లా శిష్టకరణం సంఘం అధ్వర్యంలో శిష్టకరణం బంధువులతో విజయవాడ యం జి రోడ్ లోని విదర హోటల్ నందు ఆత్మీయ సమావేశం నిర్వహించ డమైనది. ఈ సమావేశంలో అనేకమంది శిష్టకరణం బంధువులు పాల్గొనటం జరిగినది. ఈ సందర్భంగా తీసిన ఈ ఫోటోలో ఉన్నవారు కూచున్నవారు వరసగా కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ శ్రీ గుమ్మ ఉమాశంకర్ పట్నాయక్, శ్రీ యూ. జె. ఎం. రావు, పోలీస్ ఇంటెలిజెన్సు ఇన్స్పెక్టర్ శ్రీ రాధాకృష్ణ గార్లు. నిలుచున్నవారు వరసగా సచివాలయం "హోమ్" శాఖ ప్రధాన అధికారి శ్రీ రఘుపాత్రుని మల్లేశ్వర రావు, జిల్లా నాయకులు శ్రీ సింగుమహంతి సత్యేంద్ర నాథ్, రాష్ట్ర సంఘ ప్రథమ ఉపాధ్యక్షులు శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ గార్లు.



# సౌభ్రాతృత్వ పుట –ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ

## ఏ ఐ పి ఎస్ కె ఏ ప్రయాణం, మైలురాళ్ళు

ఏ ఐ పి ఎస్ కె ఏ- అసోసియేషన్ ప్రయాణంలో మైలురాళ్లు ఒకసారి మననము చేసుకుందాము .ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ వెలుపల శిష్టకరణం యొక్క బంధాన్ని బలోపేతం చేయాలనే ఏకైక ఆలోచనతో, డాక్టర్ జిఎస్ పట్నాయక్ ఆధ్వర్యంలో శ్రీ రమేష్ పట్నాయక్, శ్రీ వి. ఉమామహేశ్వరరావు మరియు శ్రీ హరి మోహన్ పాత్రో, ఆల్ ఇండియా ప్రవాసాంధ్ర శిష్ట కరణం అసోసియేషన్ (ఏ ఐ పి ఎస్ కె ఏ) ప్రారంభించారు. వివిధ విలువ ఆధారిత కార్యకలాపాల ద్వారా సంఘం యొక్క సర్వతోముఖాభివృద్ధికి దోహదపడటం దీని లక్ష్యం. ఈ అసోసియేషన్ మన సాంస్కృతికంగా గొప్ప మూలాలు మరియు సంప్రదాయాలను రక్షించే ఉద్దేశ్యంతో పనిచేస్తుంది.




శ్రీ జి.ఎస్.పట్నాయక్-ముఖ్య పోషకుడు, శ్రీ రమేష్ పట్నాయక్-అధ్యక్షుడు, శ్రీ వి.ఉమామహేశ్వరరావు-వర్కింగ్ ప్రెసిడెంట్, శ్రీ యు రవి పట్నాయక్-వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ చౌదరి ప్రసాద్-వైస్ ప్రెసిడెంట్, శ్రీమతి. రాజకుమారి పాత్రో-ప్యాట్రన్, శ్రీ హరిమోహన్ పాత్రో-జనరల్ సెక్రటరీ, శ్రీ తిరుపతి రావు-జట్ సెక్రటరీ, శ్రీమతి సంధయరాజ్-జడ్ సెక్రటరీ

ఈ సంవత్సరం ప్రయాణం లో, మేము శిష్టకరణ జీవితంలోని అన్ని రంగాలకు, అన్ని వయసుల వారిని లింగ బేధము లేకుండ చేరుకోవడానికి మా వంతు ప్రయత్నం చేసాము. మా సంగీతం, నృత్యం, డ్రాయింగ్, కళ, సంస్కృతి, సైన్స్, క్విజ్, ఇంటెలిజెన్స్, సాహిత్యం, కవిత్వం, సాంప్రదాయ విలువలు మరియు ఆచారాలలో వారి స్వాభావిక ప్రతిభను ప్రదర్శించడానికి వేదికను సృష్టించింది. ఇది సభ్యులు తమ బంధువులకు సహకరించే మార్గాలను అన్వేషించే అవకాశాన్ని కూడా సృష్టిస్తోంది. వర్చువల్ జూమ్ మీటింగ్‌లు మరియు వాట్సాప్ గ్రూపుల ద్వారా విభిన్న ఈవెంట్‌లు హోస్ట్ చేయబడ్డాయి. ఇది తొమ్మిది వర్చువల్ ఈవెంట్‌లు మరియు నాలుగు వాట్సాప్ గ్రూపుల రికార్డును నెలకొల్పింది మరియు కేవలం ఒక సంవత్సరంలో చాలా మంది సభ్యులను ప్రోత్సహించిది మరియు కనెక్ట్ చేసింది. కార్యనిర్వాహక కమిటీ జట్టు సభ్యులను ఎంపిక చేసింది మరియు ఈవెంట్‌లను విజయవంతంగా అమలు చేయడానికి సానుకూల ప్రేరణతో వారికి మార్గనిర్దేశం చేసింది. ఇది చాలా ఉత్సాహంతో మరియు పాల్గొనే వారి ఉత్తమ సృజనాత్మక ప్రయత్నాలను అందించడానికి జట్లకు శక్తినిస్తుంది.

మేము ప్రపంచవ్యాప్తంగా అనేక మంది సభ్యులను పాల్గొనడానికి మరియు సహకరించడానికి స్వాగతం! పలుకుతున్నాము.




**జూమ్ సమావేశాలు**



1. రాగ తరంగిని
10 అక్టోబర్ 2020
(గానం కార్యక్రమం)




2. రాగ నాట్య తరంగిని
24 అక్టోబర్ 2020
(డాన్స్ ఈవెంట్– దసరా)




3. శిష్ట మెధ
8, నవంబర్ 2020
(క్విజ్)



4. తమసోమా జ్యోతిర్గమయ
24 అక్టోబర్ 2020
(వంట,రంగోలి- దీపావళి)



5. మన నోములులు
మన వ్రతములు
6, డిసెంబర్ 2020




6. శిష్ట వెలుగు లాంచ్ ఈవెంట్
1 జనవరి 2021
(ఆన్ లైన్ న్యూస్ లెటర్)



7. మహిళా దినోత్సవం
9వ మార్చి 2021
(మహిళల నుంచి




8. ఉగాది వేడుకలు
11, ఏప్రిల్ 2021
(1వ వాట్సప్ ఈవెంట్)




9. జీవన తరంగాలు
13 జున్ 2021
(కోవిడ్ –ఔచిత్యం)



*మా టీమ్ సభ్యులకు ధన్యవాదాలు - వివిధ వర్చువల్ ఈవెంట్‌ల కోసం జూమ్ హోస్ట్‌లు!*

శ్రీ బి శశాంక్, శ్రీమతి బి రష్మి, శ్రీమతి సంధ్య రాజ్, శ్రీమతి రాజేశ్వరి పాత్రో, శ్రీమతి సుమన్ వి పట్నాయక్, శ్రీమతి మాధవి పాత్రో, శ్రీ ఎన్‌కె ప్రవీణ్, శ్రీ గోవింద్ పట్నాయక్, మిస్ డబ్బిరు నేహా పట్నాయక్, శ్రీమతి డి అనురాధ, శ్రీమతి డబ్బిరు రమా సత్యాదేవి, ఎస్. , శ్రీ సాయి అభిషేక్, శ్రీమతి వందన ఆదివిష్ణు.

# సౌభ్రాతృత్వ పుట —ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ

## ఏ. ఐ. పి. ఎస్. కె. ఏ గ్రూప్స్ కార్యక్రమాలు

ఏ ఐ పి ఎస్ కె ఏ తన కార్యకలాపాలను వివిధ విభాగాల ద్వారా విస్తరించింది, నిర్దిష్ట ఆసక్తులకు సంబంధించిన విభిన్న వాట్సాఫ్ సమూహాలను సృష్టించింది! మా ఎగ్జిక్యూటివ్ కమిటీ కొత్త టీమ్‌మెంబర్‌లకు బాధ్యతలను జోడించి, ప్రతిభను వెలికితీసి, జ్ఞానాన్ని దిగుమతి చేసుకుంటూ గ్రూప్‌లను చాలా ఉత్సాహంగా, చురుగ్గా మరియు సహజము గా ,వినూత్నంగా పని చేస్తున్నట్టు చూడటానికి క్రియాశీలకంగా వ్యవహరిస్తోంది.

వాట్సాప్ గ్రూపులు క్రిందివి:

ఆల్ ఇండియా ప్రవాసాంధ్ర( స్కా)- 9 అక్టోబర్ 2020న, మొత్తం సిస్టాకర్ణం కమ్యూనిటీకి సంబంధించిన సాధారణ పోస్ట్‌లు, వార్తలు మరియు షేర్ల కోసం ఒక గ్రూప్ సృష్టించబడింది, దీని నుండి మా కమ్యూనిటీలో మిగిలిన వారికి మరింత చేరువ ఆవుతుంది.

ఏ ఐ పి ఎస్ కె ఏ కళాతోరణం- ప్రతిభను వెలికితీసే గ్రూప్ 5 అక్టోబర్ 2020న మొదట్లో ప్రతిభావంతులందరికీ తర్వాత సంగీతానికి సంబంధించిన ప్రత్యేకత కోసం ప్రారంభించబడింది. మెంబర్‌లు తమ మ్యూజిక్ వీడియోలు, యూ-ట్యూబ్ లింక్‌లు, రికార్డింగ్‌లను స్మ్యూల్, స్టార్ మేకర్‌లో రోజు షేర్ చేసుకోవడం ఆనందిస్తారు. ఈ బృందం శిష్టవెలుగు మొదటి సంచికలో ప్రచురించబడిన సంఘంలోని గాయకుల జాబితా రూపొందించడంలో కూడా సహాయపడింది.

ఏ ఐ పి ఎస్ కె ఏ సాహిత్య వేదిక- 4 జూలై 2021న, మా సంఘంలోని ప్రతిభావంతులైన రచయితలు మరియు కవులను అన్వేషించడం కోసం ఒక గ్రూప్ రూపొందించబడింది. దీని ఉద్దేశ్యం రచన,కవితా నైపుణ్యాలను పెంపొందించడం, భాష మెరుగుపరచడం మరియు స్థానిక భాష యొక్క ప్రాముఖ్యతను కూడా కృషి చేయడం. జట్టు సభ్యులు - శ్రీ. వాడాడ ఉమా మహేశ్వరరావు, శ్రీమతి. సంధ్యా రాజ్ మంత్రి, శ్రీ బి శశాంక్ గ్రూప్‌లో కార్యకలాపాలను సృష్టించే లక్ష్యంతో పనిచేస్తున్నారు.

ఏ ఐ పి ఎస్ కె ఏ విజ్ఞానవేదిక -నాలెడ్జ్ షేర్లు, బ్రెయిన్ గేమ్‌లు, క్విజ్‌లు & పజిల్స్ కోసం గ్రూప్ 5 జూలై 2021న ప్రారంభించబడింది. దీని యొక్క అద్భుతమైన బృందం —శ్రీమతి రాజేశ్వరి పాత్రో, శ్రీమతి. బి. రష్మి శశాంక్, శ్రీమతి. చందనా పట్నాయక్, శ్రీమతి. లతా చౌదరి మరియు శ్రీ. బి. శశాంక్, చాలా మంది సభ్యులకు ముఖ్యంగా పిల్లలకు గట్టి పోటీతో వారి ఐ క్యూ వేగంగా పదును పెట్టడంలో చేరువయ్యారు. ప్రస్తుత తరం పిల్లలు సాధారణంగా వారి స్వంత పాఠశాల కార్యకలాపాలలో లేదా వారి స్నేహితులతో వ్యక్తిగత సమయాలలో బిజీగా ఉండగా, ఈ గుంపు పిల్లలలో కమ్యూనిటీ బంధువులలో కూడా కలిసిపోయేలా ప్రత్యేకంగా సీడ్ చేసింది

ఏ ఐ పి ఎస్ కె ఏ విజ్ఞానవేదిక - 16 సెప్టెంబర్ 2021, ఏ ఐ పి ఎస్ కె ఏ కోసం మరొక ముఖ్యమైన గ్రూప్ .ఇది బృంద సభ్యులు —శ్రీ శశాంక్, శ్రీమతి. రష్మి శశాంక్, శ్రీమతి. సుమన్.వి.పట్నాయక్ & శ్రీమతి. పక్కి రాగం చంద్రిక. ఈ గ్రూప్ ద్వారా పిల్లలు చాలా తేలికగా తెలుగు నేర్చుకుంటున్నారని చూడటం చాలా సంతృప్తిని ఇస్తుంది.

*వివిధ వాట్సాప్ గ్రూప్‌ల టీమ్ సభ్యులకు ధన్యవాదాలు!*

శ్రీ బి శశాంక్, శ్రీమతి. బి రష్మి, శ్రీమతి సంధ్య రాజ్, శ్రీమతి. రాజేశ్వరి పాత్రో, శ్రీమతి. సుమన్ వి పట్నాయక్, శ్రీమతి. పక్కి రాగం చంద్రిక, శ్రీమతి. చందనా పట్నాయక్, శ్రీమతి. లతా చౌదరి













# వ్యాసం 2

శిష్ట వెలుగు - 'ది వాయిస్ ఆఫ్ శిష్టకర్ణమ్స్' —ఏ ఐ పి ఎస్ కె ఏ యొక్క ఆన్‌లైన్ న్యూస్‌లెటర్ మూడు భాషలలో ఒకే ఎడిషన్‌లో రూపొందించబడింది మరియు ప్రారంభించబడింది. మా సంఘం వార్తలు మరియు కార్యకలాపాలు ఇందులో బాగా వేయబడ్డాయి మరియు ఫీచర్ చేయబడ్డాయి. ఇప్పటివరకు నాలుగు ఎడిషన్‌లు 1 జనవరి 2021 (సంచిక 1), 3 జూలై 2021 (సంచిక 2), 15 ఆగస్టు 2021 (సంచిక 2A) మరియు 1 అక్టోబర్ 2021 (సంచిక 3).







*- హరి మోహన్ పాత్రో, ప్రధాన కార్యదర్శి, ఎఐపిఎస్ కెఎ*

# సౌభ్రాతృత్వ పుట —కలం స్నేహితులు

## కథలు రాయడం ఎలా?

కథలు రాయడం ఒక సృజనాత్మక క్రియ. ఇది పూర్తిగా వైయక్తికం. దీనికి ప్రత్యేకంగా ' సిలబస్' అంటూ ఏమీ ఉండదు.

ప్రతిభ, వ్యుత్పత్తి, చూస్తున్న సమాజంపట్ల ఆవేదన, ఏదో ఒకటి చేయాలనే ఆర్తి, పదిమందికీ మంచి చేయాలనే తపన... ఇలా ఎన్నింటి పట్లో అవగాహన ఉండాలి. 'రాయకుండా ఉండలేను' అనే ఒక అస్థిరత మనసుని కుదిపేయాలి. అప్పుడు కలం ముందుకు పరిగెడుతుంది. కథల లోకం ఆవిష్కృతమౌతుంది.

ఇదంతా తెలియకుండానే మనసుకడలిలో జరిగే క్షీరసాగరమథనం. ఆ మథనంలో హాలాహలం పుట్టొచ్చు. అమృతం పుట్టొచ్చు. అంటే సమాజాన్ని చెడ్డదారిలో నడిపించే కథలు పుట్టొచ్చు. మంచిదారిలో నడిపించే కథలు పుట్టొచ్చు.

ప్రముఖ కథకులు రావిశాస్త్రి గారు అన్నట్లు 'కథ మంచికి హాని, చెడుకు మేలు చేయకూడదు.' ఇదొక్కటి గుర్తు పెట్టుకుంటే చాలు కథకునిగా సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది.

కథకి ముందుగా సరంజామా సిద్ధం చేసుకోవాలి. సరంజామా అంటే కాగితాలు, కలాలు కాదు. కథ మనసులోంచి కాగితాల మీదకు వచ్చే క్రమంలో మనసులో జరిగే సంఘర్షణ.

తొలుత 'కథావస్తువు' ఎన్నుకోవాలి. ఎలా?

ముందు వ్యాసాలలో చెప్పుకున్నాం -- కథకైనా, కవితకైనా మరే సృజనాత్మక ప్రక్రియకైనా సమాజమే ముడి సరుకు. నిత్యం మనం అనేక దృశ్యాలు చూస్తుంటాం. అనేక సంఘటనలు వింటూ ఉంటాం. వాటిలో జరిగే ఒక అన్యాయం, ఒక అకృత్యం, ఒక అసందర్భం, ఒక సంఘర్షణ, ఒక విచిత్రం, ఒక అద్భుతం... ఇలాంటివే కథావస్తువులౌతాయి.

ఒకసారి ఒక సమావేశంలో ప్రముఖ కథకులు చాగంటి సోమయాజులు (చాసో) గారు ఇలా చెప్పారు.

"మనం రోడ్డుమీద వెళ్తున్నపుడు ఒక లారీ ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించిన దృశ్యాన్ని చూసాం అనుకుందాం. దాన్ని ఒక కథగా రాయాలి అనుకుందాం. అపుడు ఎవరిమీద కథ రాస్తావు?

ఇంట్లో అనేక చీకాకులతో ఉండి పరధ్యానంగా లారీ నడిపిన డ్రైవర్ మీద కథ రాస్తావా?

చాలారోజులుగా మరమ్మత్తులు చేయించక లారీని అలాగే నడిపిస్తున్నాడనుకుందాం ఆలారీ యజమాని. అప్పుడు కథ లారీ యజమాని నిర్లక్ష్యం మీదకు పోతుంది.

ప్రమాదానికి గురైన వ్యక్తి ఒక్కడే సంపాదనాపరుడు. ఆవ్యక్తి మీద ఆధారపడి న కుటుంబం గురించి రాస్తావా?" అని.

ఇలా 'కథావస్తువు' ని మనం అనేక రకాలుగా ఎంచుకోవచ్చు. అయితే కథకి కావలసిన వివరాలన్నీ ముందుగా సేకరించుకొని ఒక ప్రణాళిక తో ఉపక్రమించాలి.

కథ రాసేముందు రాసే విధానం... అదే కథనం తెలుసుకోవాలి. కథ మాటలలో చెప్పేటంత సులభం కాదు కథ రాయడమంటే.

కొంతమంది చూసిన సంఘటనను చూసినట్లు గా అద్భుతంగా మాటలలో చెప్పేస్తారు ఎంతో సహజంగా. కానీ కాగితాలు ఇచ్చి రాయమంటే ఒక్క పేరా రాస్తే ఒట్టు. అంటే రాయటానికి ఇంకా ఏదో కావాలి. ఆ 'ఇంకా ఏదో' అన్నదాన్ని పట్టుకోవడమే రచయితకు సవాలు.

అది తెలియాలంటే పుంఖానుపుంఖాలుగా వచ్చిన కథలను చదవాలి. పాతతరం రచయితల కథలు, నేటితరం రచయితల కథలు తులనాత్మకంగా చదవాలి. విమర్శనాత్మకంగా చదవాలి. పరిశీలనాత్మకంగా చదవాలి.

ఉపమానాలు, జాతీయాలు, సామెతలు మొదలైనవాటిని ఎలా ఉపయోగించారో, ఎలా ఉపయోగిస్తున్నారో గమనించాలి. వాక్యనిర్మాణ మెలకువలు తెలుసుకోవాలి. ఒకే సందర్భంలో వాక్యాన్ని విభిన్నంగా రాయడాన్ని గుర్తుపెట్టుకోవాలి.

## వారం.. వారం.. సోమవారం

శ్రీ పీ వీ రమణ గారు, సాహిత్య విద్యాప్రవీణ, M.A (సంస్కృతం), M.A. (తెలుగు), M.Ed, రిటైర్డ్ ప్రిన్సిపాల్. ప్రవృత్తి : సాహిత్యాభిలాష. 39 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు.


కలం స్నేహితులు - కళావేదిక గ్రూపులో ప్రతి సోమవారం నిర్వహించే వారం.. వారం.. సోమవారం కార్యక్రమంలో కథలు రాయడం ఎలా అనే శీర్షికన శ్రీ రమణ గారు మొదటి వారం అధ్యయనం –ఆవశ్యకత గురించి తెలియచేసారు. మరి 2వ వారం అధ్యయనం – పరిశీలన తెలియచేసారు. మరి 3వ వారం బాషాసౌందర్యం గురించి తెలియచేసారు. 4వ వారం రాయడం ఎందుకు గురించి తెలియచేసారు. 5వ వారం రాయడం ఎలా గురించి తెలియచేసారు. 6వ వారం ఆధునిక కథ ఆవిర్భావం గురించి తెలియచేసారు. 7వ వారం ఆధునిక కథ విషయం, మరి తరువాత 8 వ వారం కథలు రాయడం ఎలా గురించి తెలియ చేస్తున్నారు.


## చిత్రకవితలు

అమ్మే అన్నపూర్ణ... అమ్మ ఉంటే ఆకలుండదు ఏ జీవికైనా అనే కాన్సెప్ట్ తో.. ఒక నడవగలిగే అవిటివాడు, వేరే నడవలేని అవిటి వాడు కి దానం చేసే దృశ్యం.. అపురూపం.. ఎన్నో నిగూఢ సందేశాలను పంపిస్తుంది గ్రంథాలయం వారోత్సవం లు సందర్భముగా.. మస్తిష్కం - ఒక గ్రంథాలయం అని, మరో వారం వామనుడు బలి ని పాతాళం లోకి నెట్టే చిత్రం ,ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండాలని చిత్రం. ఈ నెల కీ.శే.సిరివెన్నెల సీతారామ శాస్త్రీ గారి నిధనం సందర్భముగా చాలా మంది శిష్టకరణ కవులు తమ కవితల ద్వారా అక్షర నివాళి అర్పించారు.











ఆఖరి చిత్రం: 2009 లో చికాగో తానా సభల్లో సిరివెన్నెల సీతారామ శాస్త్రి గారితో శ్రావణ్ రాయగడ.



శ్రీ తుంబలి శివాజీ అనే ఆర్టిస్టు గీసిన మన శ్రీ బెలగాం భీమేశ్వరరావు గారి బొమ్మ

# సౌభ్రాతృత్వ పుట —వ్యవస్థాపకులు



## వందన అదివిషు - ఆర్కిటెక్ట్



ఒక వ్యవస్థాపకురాలిగా నా అనుభవాలను పంచుకోవడానికి ఈ అవకాశాన్ని తీసుకుంటున్నాను.

వ్యవస్థాపకులు యాదృచ్ఛికంగా జరగరని నేను నమ్ముతాను, అది స్వచ్ఛందంగా జరుగుతుంది. జీవితంలోని ప్రతి దశలోనూ దీనికి లోతైన అభిరుచి, భక్తిశ్రద్ధలు మరియు సరైన నిర్ణయాలు అవసరం..

వివాహం ఒకరి కెరీర్ ను ప్రకాశవంతం లేదా విచ్ఛిన్నం చేస్తుంది. ముంబైలోని కుప్పిలి వందనరావు నుండి హైదరాబాద్ లోని వందన ఆదివిష్ణు వరకు వాస్తుశిల్పిగా నా వృత్తిపరమైన ప్రయాణం కూడా నాకు స్త్రీవాద సిద్ధాంతాలు ఉన్నా, అవసరమైన స్త్రీజీవన శైలితో అంత సులభం కాదు. రెండింటి మధ్య సరైన సమతుల్యతను సాధించడానికి చాలా కృషి అవసరం. ఒక కలను సాకారం చేసుకోవడానికి, దృష్టిలో స్పష్టత ఒకరి విధిని సుగమం చేస్తుంది. అప్పుడు చాలా సార్లు విషయాలు సరిగ్గా స్థానంలో వస్తాయి, కానీ మనం కేవలం కలిసి రాని 'చాలా విషయాలపై' సమయాన్ని మరియు శక్తిని వృధా చేస్తాము. నాకు, యుఎస్ఎ, ముంబై, చిన్న పట్టణాలు లో మ్యాచ్ లు మరియు ఆర్కిటెక్ట్ గా భాగస్వామి అవకాశాలు వచ్చినా నేను 'నో' అనగలిగాను. నేను ఆర్కిటెక్ట్ గా ప్రాక్టీస్ చేయాలనే నా లక్ష్యం మార్చుకోవాల్సి వస్తుందని.

కొత్తదాన్ని అన్వేషించడానికి ఎల్లప్పుడూ డ్రైవ్ ఉత్తేజ భరితమైనది! నేను ఒక టైపాలజీ నుండి మరొక టైపాలజీకి పరివర్తన సాహసోపేతంగా ప్రయత్నించాను. నేను ఎక్కువ లో ఎక్కువ 5గురు టీమ్ యొక్క చిన్న ఆఫీసుకు పరిమితం చేయబడ్డ భారీ ప్రాజెక్ట్ ల్లో నిమగ్నం కావడానికి, నేను ఒక పెద్ద సంస్థతో అసోసియేట్ అయ్యాను. ఎన్ ఐఐఎమ్ ఎస్, విఎమ్ ఎస్, ఎస్ ఆర్ ఎమ్, విఐటి, టిటిడి వంటి ఆసుపత్రులు, సంస్థలు మరియు ఆల్ ఇండియా పోటీల్లో, తరువాత పారిశ్రామిక నిర్మాణకళలోకి ప్రవేశించాను - అంటే హ్యుందాయ్ మోటార్స్ (కొరియన్ కంపెనీ). మనం పరిమితులను సవాళ్లగా మార్చడం నేర్చుకోవాలి, అదే పరిణామం చెందడానికి ఒక మార్గం! విజయాన్ని సాధించడానికి పెద్ద కార్యాలయాలను, భారీ మానవ శక్తిని తప్పనిసరిగా నిర్వహించాల్సిన అవసరం లేదు.

విజయం అంటే ఎంత డబ్బు సంపాదిస్తాం అనే దాని గురించి కాదు, కానీ ప్రజల జీవితాల్లో ఎంత మార్పు ను తీసుకువస్తాం అన్నదే. చెల్లింపుల విషయంలో, సరైన వ్యూహంతో, ఆత్మగౌరవంతో పనిచేస్తే, ఎవరూ మోసం చేయలేరు.

ఒక మహిళ కావడంతో, ఒక దశాబ్దం క్రితం, 'మీరు ఇంటీరియర్ డిజైనర్ నా? ' అని ఎప్పుడూ ప్రశ్నించబడేదాన్ని. 'లేదు! నేను ఆర్కిటెక్ట్ ని, సైట్ సందర్శనల కొరకు నేను స్లాబ్ లను ఎక్కాను, సైట్ లేదా మీటింగ్ ల్లో చాల సమయం గడుపుతాను.' అయితే ఇప్పుడు ఎక్కువ మంది బాలికలు ఈ సృజనాత్మక రంగాన్ని ఎంచుకునే పరిస్థితులు వచ్చాయి. రాబోయే ఆర్కిటెక్ట్ లకు నా శుభాకాంక్షలు.

తన ప్రత్యేకమైన పెంపకంతో మరియు లౌకికం నేర్పిన మా తండ్రికి నా కృతజ్ఞతను తెలియజేయకుండా ఈ వ్యాసం ముగించను; నన్ను నేనుగా స్వీకరించిన నా భర్తకు, నేను ఈ రోజు ఈ స్థితిలో ఉన్నందుకు కారకులైన చాల మందికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

*"తలచుకున్న మనస్సుకు ఏదీ అసాధ్యం కాదు!"*



హ్యుందాయ్ మోటార్స్ - ఆర్కిటెక్చర్/స్ట్రక్చరల్/ఫైర్/ఎసి/ఎలక్ట్రికల్/ప్లంబింగ్



ఇంటీరియర్ డిజైన్ ఎగ్జిక్యూషన్-ఎసి/ఫైర్/ఎలక్ట్రికల్/ప్లంబింగ్










Vandana /
Architect, Interior Designer

### *గుర్తింపు-*

- చెన్నైలోని స్థానిక వార్తాపత్రిక ఆర్కాట్ రోడ్ టైమ్స్ లో వీక్లీ కాలమ్ ఉమెన్ ఎట్ వర్క్ లో ప్రచురణ.
- ఒక తెలుగు ఛానెల్ టివి-5లో 10 ఎపిసోడ్ల లో హైదరాబాద్ లో నా ఇంటీరియర్ ప్రాజెక్టులు కొన్ని ప్రదర్శన.
- మరో సంస్థకు చీఫ్ ఆర్కిటెక్ట్ గా ఒక ఆరోగ్య కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో అప్పటి ఆంధ్రప్రదేశ్ సీఎం శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు గారిని కలిసే అవకాశం.



### *తన గురుంచి-*

ప్రాక్టీస్ -
చెన్నై, హైదరాబాద్, వైజాగ్, విజయవాడ మొదలైనవి

వృత్తి -
ఎల్.ఎస్.రహేజా స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, బాంద్రా, ముంబై, 1992 బ్యాచ్

విద్యాలయాలు-
కేంద్రీయ విద్యాలయ ముంబై, నజీరా (అస్సాం), భువనేశ్వర్, ఉజ్జయిని, భరూచ్, అహ్మదాబాద్.

సంప్రదించుట కొరకు -
వందన ఆదివిష్ణు
8056018566
edges.wings@gmail.com

### *దశ వారీగా వివిధ టోపోలజీలను అన్వేషించడం-*

EDGES WINGS
Scratch to finish
ARCHITECTURE I INTERIORS I LANDSCAPING

- రెసిడెన్షియల్ ఆర్కిటెక్చర్
- రెసిడెన్షియల్ ఇంటీరియర్స్
- రెసిడెన్షియల్ ఇంటీరియర్స్ ఎగ్జిక్యూషన్
- ఇతర టైపోలజీస్ ఆర్కిటెక్చర్
- కమర్షియల్ ఇంటీరియర్స్
- కమర్షియల్ ఇంటీరియర్స్ టర్న్ కీ సొల్యూషన్, ఎగ్జిక్యూషన్
- నివాస / వాణిజ్య ప్రాజెక్టులు
- అవుట్ స్టేషన్ ప్రాజెక్టులు
- ఇతర సంస్థతో అనుబంధం
- ఆరోగ్య సంరక్షణ/సంస్థలు
- ఇండస్ట్రియల్ ఆర్కిటెక్చర్
- రిఫైన్డ్ ఆర్కిటెక్చర్/ఇంటీరియర్స్

# వివాహ వేదిక



Vivaha Vedika
వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | హారిక |
| ఇంటిపేరు | కేడూరు |
| తండ్రి పేరు | కె.రామకృష్ణారావు |
| గోత్రం | నాగేశ్వర్ |
| పుట్టిన తేది | 26-Aug-2000 |
| నక్షత్రం | పునర్వసు |
| ఎత్తు | 5' 5" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | B.SC |
| ప్రాధాన్యత | GOVT JOB, మంచి PVT నియమించబడిన |

| | |
|---|---|
| పేరు | పద్మావతి |
| ఇంటిపేరు | పక్కి |
| తండ్రి పేరు | పి.భవానీ శంకర్ రావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 23-Jan-1998 |
| నక్షత్రం | పునర్వసు |
| ఎత్తు | 5' 2" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | ఏదైనా డిగ్రీ, హైదరాబాద్, |

| | |
|---|---|
| పేరు | సమీరా |
| ఇంటిపేరు | సాలిహుండం |
| తండ్రి పేరు | ఎస్.బి.శ్రీనివాస్ |
| గోత్రం | కౌశిక |
| పుట్టిన తేది | 10-Apr-1994 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5' |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి గూగుల్ ఇండియా |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | |



| | |
|---|---|
| పేరు | బాలాజీ |
| ఇంటిపేరు | వాండ్రంగి |
| తండ్రి పేరు | వి.టి.బి.పట్నాయక్ |
| గోత్రం | ఆత్రేయ |
| పుట్టిన తేది | 8-Sep-1991 |
| నక్షత్రం | పుష్యమి |
| ఎత్తు | 5' 6" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | వ్యాపారం |
| పనిచేసే స్థలం | వైజాగ్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | పాన్-ఇండియా; |

| | |
|---|---|
| పేరు | కిరణ్ కుమార్ పట్నాయక్ |
| ఇంటిపేరు | పట్నాయకుని |
| తండ్రి పేరు | పి.తిరుపతిరావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 24-Jul-1995 |
| నక్షత్రం | |
| ఎత్తు | 5'10" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి RMSI ఇండియా హైదరాబాద్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | ఏదైనా ఉద్యోగం హోల్డర్ లేదా సీకర్; |

| | |
|---|---|
| పేరు | లక్ష్మి నరసింహ మూర్తి |
| ఇంటిపేరు | నాగుమంత్రి |
| తండ్రి పేరు | ఎస్.రామమూర్తి |
| గోత్రం | అంగీరస |
| పుట్టిన తేది | 6-May-1991 |
| నక్షత్రం | శ్రావణ |
| ఎత్తు | 5' 8" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | MCA |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | లక్ష్మి శేఖర్ |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | నాగభూషణ రావు |
| గోత్రం | |
| పుట్టిన తేది | 25-Oct-1980 |
| నక్షత్రం | కృతిక |
| ఎత్తు | 0 |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి అరబ్ జాతీయ |
| పనిచేసే స్థలం | సుడిగాలి |
| విద్యార్హత | MCA |
| ప్రాధాన్యత | స్నేహపూర్వక కుటుంబం, డిగ్రీ, |

| | |
|---|---|
| పేరు | సుకేష్ |
| ఇంటిపేరు | బర్రి |
| తండ్రి పేరు | నరసింగ రావు |
| గోత్రం | కౌషిక |
| పుట్టిన తేది | 7-Aug-1994 |
| నక్షత్రం | ఆశ్లేష |
| ఎత్తు | 5'10" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | JOB, 3TO 4YRS గ్యాప్ |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*వివరాలకు సంప్రదించండి: నరేష్ దశిమంత్రి - 96405 67625*

# ప్రతిభాస్థలి

(గత 12 సంచికల నుండి పునశ్చరణ)

**రఘుపాత్రుని కృష్ణ ప్రసాద్**
శిల్పాలు


2021 JAN






**సాయి ఆదిత్య**
కాన్వాస్ పెయింటింగ్

2021 MAY



**సుజాత బట్లంకి**
డ్రాయింగ్, పెయింటింగ్

2021 AUG







**Barbie Dressing**

2021 NOV





**పక్కి ప్రసాద్**
నఖ, వ్యంగ్య, వర్ణ చిత్రాలు

2021 MAR









**బట్లంకి వెంకట్ రిషి**
టెన్నిస్ ప్రతిభ

2021 AUG









**వివేకా చౌదరి**
కళాకృతులు



**కాశీమహంతి గాయత్రి**
చిత్రలేఖనం



**బర్లీ సౌమ్య**
రచన, పెయింటింగ్



**వత్సల రావు**
గణేశ బంక మట్టి బొమ్మలు, క్రాఫ్ట్ వర్క్ షాప్ లు

2021 OCT





# ప్రతిభాస్థలి


(గత 12 సంచికల నుండి పునశ్చరణ)

**కొండవలస నందిని**
పెన్సిల్ స్కెచ్ లు





**రుషాలీ పట్నాయక్**
డ్రాయింగ్ లు, పెయింటింగ్ లు

2021 JUL


**డబ్బీరు నీహారిక**
కూచిపూడి నృత్యం

2021 AUG



**నళిని కుప్పిలి**
తంజావూర్ వర్ణచిత్రాలు, క్విల్డ్ బొమ్మలు, జనపనార వస్తువులు మొ||

2021 SEP








**నీలమ తమిరిసి**
కళాత్మక వస్తువులు

2020 DEC



**రోషిని కుప్పిలి**
బహుళ ప్రతిభ

2021 NOV



**అభిలాష కుప్పిలి**
కళాత్మక కేకులు

2021 JUN





**వాండ్రంగి వాసంతి**
వర్ణచిత్రాలు

2021 FEB



**మేజిక్ సాగర్**
బహుళ ప్రతిభ

2021 NOV



## ప్రతిభాస్థలి

# రేఖాచిత్రాలు, రంగుల మట్టిబొమ్మల లో అందెవేసిన చేయి




రాయపూర్, ఛత్తీస్గఢ్ లో నివసించే తంపటాపల్లి విశాల్ సి.ఏ చదువుతూ, రేఖచిత్రాలలో, రంగు రంగు మట్టి బోమ్మలు తయారు చేయడం హాబీ గా పెట్టుకున్నారు. ఇప్పటిదాకా చాలరకములైన చిత్రాలు బొమ్మలు తయారు చేసారు. మచ్చుకు కొన్ని ఇక్కడ ఇవ్వడం జరిగింది.

ఈయన శ్రీ తంపటాపల్లి ప్రసాద్ రావు, శ్రీమతి గిరిజ గార్ల పుత్రుడు మరియు శ్రీ కొండవలస శ్రీనివాసరావు రాయపూర్ వారి మరదలు కొడుకు.






































# మన యూట్యూబర్స్

## యూట్యూబర్స్-శిష్టకరణం వాట్సాప్ గ్రూప్ 15-7-2021న ప్రారంభమైంది

| | | | |
|---|---|---|---|
| 1 | పక్కి ఉదయశ్రీ | https://youtube.com/channel/UC6F_KHmJXiosDcyr6zInEmg | వంటకాలు, తోటపని |
| 2 | డాక్టర్ చౌదరి ప్రసాద్ | https://www.youtube.com/user/chowdariprasad | కరోకే పాటలు |
| 3 | సాయి | https://youtube.com/channel/UCNF9e_sr-EEF0mFic9mZ5Zw | విద్య & వినోదం |
| 4 | బలివాడ పద్మజ | https://youtube.com/c/Balivadabalivada | రంగోలి & వంట |
| 5 | ARK.రావు | https://youtube.com/channel/UC9lU1uxCVz2LExZVEc7vckA | ప్రయాణం |
| 6 | అనిల్ కుమార్ పట్నాయక్ | https://youtube.com/channel/UC7GCpoAglfuVRfJNl9BjSbQ | Snapixs ఫోటోగ్రఫీ, వెడ్డింగ్ క్యాండిడ్ టీజర్‌లు & పాటలు |
| 7 | బానంగ సురేష్ | https://youtube.com/channel/UCiqI3ZtYUKKxIPP3D-Z73tA | వినోదం, విశేషాలు |
| 8 | పట్నాయికుని వి.ఎస్. మధుసూదన్ | https://youtube.com/channel/UCWBOzeOrlP8_eos7b4KNltQ | వాస్తు నిర్మాణ ప్రణాళికలు |
| 9 | పక్కి రాగం చంద్రికా పట్నాయక్ | https://youtube.com/channel/UC7GC0wCNTqCZgEMU3t0lRyw | పేరెంటింగ్ & లైఫ్ స్కిల్స్, సాంగ్స్ వ్లాగ్‌లు, వంటకాలు |
| 10 | రవి సదాశివుని | https://youtube.com/YogaWithSupraja | |
| 11 | శ్రీదేవి | https://www.youtube.com/c/SriCreatives | విద్య, వంటకాలు, చేతిపనులు, రంగోలి, నృత్యాలు, భక్తి |
| 12 | హరిత పట్నాయక్ | https://youtu.be/l8xg-xucZKc | ప్రయాణం & వంట |
| 13 | దేవి ప్రసాద్ బలివాడ | https://youtube.com/c/ShadeStudiosYT | ఇండిపెండెంట్, డెమో & షార్ట్ ఫిల్మ్‌లు, సంగీతం, పాటలు, |
| 14 | డబ్బిరు నిహారిక | https://youtu.be/fQkzoqHivko | షార్ట్ ఫిల్మ్స్, క్లాసికల్ డ్యాన్స్ |
| 15 | డబ్బిరు సౌజన్య | https://youtu.be/glQwUQOAw3c | |
| 16 | ఉమా మహేశ్వరరావు పక్కి, | https://youtube.com/c/UMRaoPakki | గణితం యొక్క |
| 17 | మార్కొండ పట్నాయికుని రమేష్ బాబు | https://youtube.com/channel/UCASBJS9yohRDnujDVh2Yndw | సంగీతం |
| 18 | సదాశివుని శశి ప్రభ | https://youtube.com/channel/UCuprq6JavGkrLpqexXXyTnQ | వంటకం |
| 19 | నిర్మల్ పట్నాయక్ | https://youtu.be/58rq08mM-Ug | చెఫ్ లాగా ఉడికించాలి |
| 20 | బెహరా శ్రీలత | https://youtube.com/c/SrilathaCreations4U | |
| 21 | సదాశివుని లక్ష్మణరావు | https://www.youtube.com/channel/UCEyRtDcUjIDpwwJn88fj1Gw | వ్యంగ్య చిత్రాలూ & భక్తిరసం |
| 22 | శేఖరమంత్రి ఉగ్రనరసింహమూర్తి | https://www.youtube.com/channel/UCrKmIHr5gPQvgaMJM9hvF3A | రైతులు & సామాజిక వార్తలు |
| 23 | సదాశివుని దీపక్‌కుమార్ | https://youtube.com/channel/UCKpcW8Q3LnHcr-rs-Dr8CDw | ఆటలు |
| 24 | అవిలాల శ్రీధర్ | https://youtube.com/channel/UC6bDWGh6ztLOMunNTTnpZmw | మన సంస్కృతి, సామాజిక కార్యకలాపాలు. |
| 25 | జె వి పూర్ణిమ | https://www.youtube.com/channel/UCezj7gBgZ5h9emEebiqe1pg | సంగీతం |
| 26 | పట్నాయికుని శంకరనారాయణ | https://youtube.com/c/eZyArt | కళ |
| 27 | బలివాడ శివకుమార్ పట్నాయక్ | https://youtube.com/channel/UCECEtsazYHp96BhzoXLTA_A | కళ, రాజకీయాలు, సామాజిక సేవలు |
| 28 | బలివాడ వెంకట సాయిరాం ఆకాష్ | https://youtube.com/channel/UCIVe4lyAsertE7arzB568jg | ఆటలు |
| 29 | ఉరిటి సూర్య ప్రసాద రావు | https://youtube.com/c/SKMotivators | ప్రేరణాత్మక వీడియోలు |
| 30 | వేణుమ్ శివరాజ్ | https://www.youtube.com/channel/UCeHP-hmmQKvZyaLkoYSTcOA | షాపింగ్ సమాచారం |
| 31 | సతుజోడ సమన్వితా | https://youtube.com/channel/UCjMr9lmifgJ7xr3S46t-Efg | పర్యాటక ప్రదేశాలు |
| 32 | శోభా రాణి పట్నాయక్ | https://youtube.com/channel/UCS_UL7cY-0DQbbI_MDD_2kg | ఇంటర్ ఫిజిక్స్/ ఐఐటీ జేఈఈ మెయిన్స్/ అడ్వాన్స్‌డ్, నీట్ |
| 33 | చౌదరి సురేష్ కుమార్ | https://youtube.com/channel/UCkY0mzVpOq2croyK-BVvcVA | చదువు |
| 34 | భాసురి లక్ష్మి శరణ్య | https://youtube.com/channel/UC4inLomjz2BzH7fKqjJvqqg | Vlogs & Diys |
| 35 | డి సంతోషరాజు | https://youtube.com/c/teluguwebguru | IT పాఠాలు |
| 36 | నాగుమంత్రి .వి. ఖ్యాతి. | https://youtube.com/channel/UCPGwVT69xRW0btQS53obZ4A | ఖ్యాతి పైట్లు |
| 37 | మోటూరి నారాయణరావు | https://youtube.com/channel/UCRWMjUB580jLwlg08uDZjVg | వార్తలు & ఇంటర్వ్యూలు |
| 38 | రేగా సూర్యారావు | https://www.youtube.com/channel/UCSF-lCd0YAFNkhKFIJ1P22w | లా విషయాలపై ఉపన్యాసాలు |
| 39 | రఘుపాత్రుని చిరంజీవి | https://youtube.com/channel/UCh9JaMad9aBMnNustCLge9g | చట్టపరమైన విషయాలు |
| 40 | మేజిక్ సాగర్ | https://youtube.com/channel/UClc9w1gY9eH5HjvV-cWTgmg | వినోదం |
| 41 | సుమన్ నందిగం | https://www.youtube.com/channel/UC8RZBHSp4e8E15wrLPf_a0Q | పిల్లలు & తల్లిదండ్రుల కోసం ఆడియో కథనాలు. |
| 42 | ఉమామహేశ్వరి బురవల్లి | https://youtube.com/channel/UCGNF-bkc_HUZ3ylh7RxC9rg | సైన్స్ లో పాఠాలు |
| 43 | పట్నాయికుని లక్ష్మీ దీప వల్లి | https://youtube.com/channel/UC57_cJdZ6qpXkIu1MvkizYw | చట్టపరమైన |
| 44 | నాగుమంత్రి అనూష | https://youtube.com/channel/UCRGxEO1054QvHnQkymR9cKA | వంట, వ్లాగ్‌లు, అలంకారాలు & ఈవెంట్‌లు |
| 45 | మధులత | https://youtube.com/c/SivaVidya | ఆధ్యాత్మిక & యుద్ధ కళలు |












## ఆరోగ్యమస్తు

# మంచి ఆరోగ్యం కొరకు చిట్కాలు

ఆరోగ్యకరమైన మనస్సు ఆరోగ్యవంతమైన శరీరానికి ఒక పూర్వప్రమాణం. ఇప్పటి వరకు ఇది 'అవుట్ సైడ్ -ఇన్', శరీరం & ఆపై మనస్సు మరియు చివరిగా ఆత్మతో పరిగణించబడింది. ప్రస్తుత యుగంలో, ఈ విధానం యొక్క క్రమం త్రిప్పివేయబడుతుంది. మానవ అవగాహన కోసం పరివర్తన నెమ్మదిగా 'ఇన్‌సైడ్-అవుట్'కి అభివృద్ధి చెందుతోంది.

"ప్రజలు వివిధ ఆధ్యాత్మిక మార్గాల ద్వారా ఒంటరితనం మరియు ఆందోళన యొక్క శూన్యతను తీర్చడానికి మార్గాలను చూస్తున్నారు. ఉదాహరణకు, ధ్యానం యాప్‌లు పెరుగుతున్నాయి, మనస్సు, శరీరం మరియు ఆత్మను ఎలా శాంతపరచాలో మరియు శాశ్వతమైన శాంతి, ఆనందాన్ని ఎలా తీసుకురావాలనే దానిపై ఉచిత కోర్సులను అందిస్తున్నారు. క్లిష్ట పరిస్థితులలో నవ్వుతూ ఉండాలని చూస్తున్నారు"

అంతులేని జుంబా అలాగే యోగా సెషన్‌లు మరియు వర్కవుట్‌లు ఉన్నప్పటికీ, ప్రజలు ఇప్పటికీ అసంతోషంతో, అశాంతితో ఉంటున్నారు.

- (టైమ్స్ ఆఫ్ ఇండియా నుండి)

మనస్సును శాంతపరిచే పద్ధతులు మరియు కొంచెం శారీరక దృఢత్వం కొరకు నిరంతర సరళ అభ్యాసం ఒక సాధారణ మానవ మనస్సు దీర్ఘకాలంలో ఆనంద ప్రపంచానికి దారితీసే గొప్ప మంత్రం. సాధారణ అభ్యాసం మీ మనస్సును మచ్చిక చేసుకుంటుంది మరియు మీ శరీరాన్ని ఒక దినచర్యను అనుసరించేలా చేస్తుంది.

గుర్తుంచుకోండి ! మెదడు వేరు, మనసు వేరు.

మీ మనస్సును తాజాగా ఉంచడం మరియు సానుకూలతతో తినిపించడం ద్వారా మీ మనస్సును జాగ్రత్తగా చూసుకోండి.

మిమ్మల్ని మీరు స్వయం ప్రవర్ధించుకోండి ——

1. త్వరగా మేల్కొలపడానికి మిమ్మల్ని మీరు ప్రేరేపించుకోండి.
2. కాలకృత్యాలు తీర్చుకొని కొంత శాంతి కోసం మీ మనస్సు మరియు శరీరాన్ని సిద్ధం చేయండి
3. సరైన మార్గదర్శకత్వంతో కనీసం 30 నిమిషాల పాటు ప్రాణాయామం మరియు ఇతర శ్వాస వ్యాయామాలు చేయండి. సూర్య బేధి, చంద్ర బేధి, అనులోమ్విలోమ్, బ్రహ్మరి, కపాలభాతి, బస్త్రిక
4. 10 నిమిషాల ధ్యానం (ప్రారంభకులకు: శ్వాసపై మాత్రమే దృష్టి పెట్టండి మరియు మీ శరీరంలోని మార్పులను గమనించండి)
5. మీ కళ్ళు తెరిచి చిరునవ్వుతో మీ అరచేతులను చూడండి. (ఇది చాలా ముఖ్యమైనది). చిరునవ్వుతో కొత్త రోజుకు స్వాగతం.
6. ఒక గ్లాసు గోరువెచ్చని నీరు త్రాగాలి. ఇప్పుడు మీ పని కోసం ముందుకు సాగండి!

కొంత శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండటానికి ఇష్టపడే వారు మీ ప్రాణాయామ సాధన యొక్క మొదటి 30 నిమిషాల తర్వాత వారి ఆసక్తులను అనుసరించవచ్చు. లేదా కనీసం రాత్రి పడుకునే ముందు దీన్ని చేయడానికి ప్రయత్నించండి (ఇది నిద్రలేమితో పోరాడటానికి సహాయపడుతుంది)

క్రమశిక్షణ కష్టమా ??

1. మీ రోజువారీ దినచర్యకు ఒక నిర్దిష్ట సమయ సరళిని కలిగి ఉండాలి, అంటే మేల్కొలే సమయం, వ్యాయామం, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, చిరుతిండి, రాత్రి భోజనం, నిద్ర.




2. కొన్ని రోజులు ఖచ్చితంగా పాటించండి. తప్పక కొద్ది రోజుల్లో ట్రాక్ లో పడతారు.
3. అతిగా తినడం మానేయండి
4. మీ కడుపు మీకు గుర్తు చేసే ముందు తినండి (ఇది ఎసిడిటీ నివారణకు సహాయపడుతుంది)
5. మీకు దాహం వేసే ముందు నీరు త్రాగండి (కనీసం ప్రతి 2 గంటలకు ఒక గ్లాసు నీరు తాగే అలవాటును పెంపొందించండి)
   - హడావిడిగా తాగకుండా ఉండటానికి ప్రయత్నించండి.
   - కూర్చుని నెమ్మదిగా త్రాగండి.
   - ఆహారం తీసుకున్న వెంటనే నీళ్లు తాగకండి. కనీసం 20 నిమి గ్యాప్ ఇవ్వండి.



ఇవి ప్రతి ఒక్కరూ అనుసరించగల కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లు. మనలో చాలా మందికి కూడా తెలుసు, కానీ ఇది ఇక్కడ మనందరికీ సంకలనం చేయబడిన జ్ఞాపిక అనుకోండి.

అన్నింటికీ మించి, సంతోషంగా ఉండటం నేర్చుకోవాలి మరియు జీవితంలోని ప్రతి క్షణాన్ని చిరునవ్వుతో ఆస్వాదించాలి.

- రచన: సుదీప్తి బెహెరా

# సౌందర్యమస్తు

## అందంగా కనిపించడానికి చిట్కాలు

ప్రియమైన లేడీస్ & గర్ల్స్!

చాలా తక్కువ మంది వృత్తిపరంగా మోడలింగ్‌ను కెరీర్‌గా ఎంచుకొనవచ్చు. అయినా, అందంగా కనిపించడం అనేది సగటు మహిళల కోరిక. ఈ నెల 'లేఖ'లో సుదీప్తి బెహరా అనుభవం నుండి కొన్ని చిట్కాలను పంచుకుంటున్నాము. ఈమె స్వర్గీయ శ్రీ డాక్టర్ గోపీనాథ్ బెహరా కుమార్తె (శ్రీ మార్తాండరావు బెహరా గారి మనుమరాలు). ఆమె ఫ్యాషన్ ప్రియురాలు మరియు హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త. ఆమె SOULEGGACE అనే దుస్తుల దుకాణాన్ని కూడా నడుపుతోంది మరియు గాయని, ఫిట్‌నెస్ ఫ్రీక్ కూడా.

సుదీప్తి ఇలా అంటోంది, "ఒక మోడల్ గా, మీరు ఒక ఉత్పత్తిని అత్యుత్తమంగా ప్రాజెక్ట్ చేయడం మీ భుజంపై పెద్ద బాధ్యత.. ఏ ఫ్యాషన్ పరిశ్రమకైనా ప్రజలలో ఆసక్తిని సృష్టించడం ప్రధాన నినాదం. బ్రాండ్ లు తమ బ్రాండ్ కు విలువను జోడించడం కొరకు ప్రముఖ మోడల్స్ ని ఉపయోగిస్తాయి. మనము టాప్ మోడల్ కావడానికి రేసులో లేము; కానీ జీవితాన్ని ఆస్వాదించడానికి రేసులో ఉన్నాము! మీ పై మీరు నమ్మకంగా ఉండండి, మీ స్వంత శైలి మరియు గుర్తింపును సృష్టించండి, రూపాన్ని నిర్ణయించండి!

అందంగా పోజుఇవ్వడానికి ఇష్టపడే వారికి ఇవిగో కొన్ని సరళమైన చిట్కాలు, తమ కోసం మాత్రమే అయినా లేదా మోడలింగ్ లో కెరీర్ ప్రారంభించాలనుకుంటున్నా.

**ఎలా పోజు ఇవ్వాలో తెలియదా???** ఒక చిరునవ్వే చాలు, అది మీ కళ్ళలో కనిపించాలి. దీంతో సొగసైన, సరళమైన క్లిక్ ఖచ్చితంగా వస్తుంది!





**మీ భంగిమ నిటారుగా ఉండనివ్వండి** (ఎత్తుగా నిలబడి) మరియు నేరుగా చూడండి. ఇది విశ్వాసాన్ని ప్రదర్శిస్తుంది!

**కూర్చునే భంగిమ** అది కనిపించినంత సులభం కాదు! మీ భంగిమలో కొద్దిగా వాలిపోవడం వల్ల అది ఎబ్బెట్టుగా కనిపిస్తుంది. హ్యాండ్ పొజిషనింగ్ లో కొద్దిగా తేడా తో పిచ్చెక్కించవచ్చు!





**సులభ రీతి నడవడిక** అలవర్చుకోండి, మిమ్మల్ని మీరు చాటుకోవడానికి. మీ వేషధారణకు సరిపోయే విధంగా రూపాన్ని ఇవ్వండి లేదా పోజ్ చేయండి. మీరు ధరించే రంగులతో పాటు మిమ్మల్ని మీరు ప్రదర్శించే విధానాన్ని మార్చుకోండి!

**ఒక చిన్ని రూపంలో మీరే,** మోడలింగ్ చేసేటప్పుడు బయటకు వచ్చే మంచి విషయం. ముఖ్యంగా మేటి ఫోటోగ్రాఫర్ తప్పనిసరి!







# మన సంపదలు

## శిష్టకరణ జాతి గీతం

పాడరా! మన జాతి సౌరభాన్ని!
పొగడరా! మన జాతి వైభవాన్ని!
కొనియాడరా! మన జాతి గౌరవాన్ని!
చాటి చెప్పరా! మన జాతి సుఖ్యాతిని.
//పాడరా//

కలం పట్టూ వాడు శిష్టకరణమేనట,
మనమంతా వాగ్దేవి సంతానమేనటా,
చిత్రగుప్తుని వంశస్థులం మనమేనటా,
ఉన్నత ఉద్యోగాలలో మనమేనట.
//పాడరా//

ఐఏయస్లు, ఐపీఎస్లు, సిఏలు మనమేనట,
లాయర్లు, డాక్టర్లు, ఇంజినీర్లు మనమేనటా,
విద్యబోధించు ఉపాధ్యాయులం మనమేనట,
మేధావులుండే జాతి మన శిష్ట కరణమేనటా.
//పాడరా//

మహాకవుల కుటుంబం మనదేనోయీ,
గొప్ప కళాకారులున్న జాతి మనదేనోయీ,
ఇందు గలడు అందు లేడని సందేహము వలదోయీ,
ఎందెందు వెదికినా కనిపించేది,
మన కరణమే నోయీ....
శిష్ట కరణమే నోయీ.
//పాడరా//



ఈ వంగ మనది, ఆ కళింగ మనది,
ఉత్తర, దక్షిణాది ప్రాంతాలు మనవి,
శిష్ట కరణాల గడప లేనిదే...
ఈ ఇలపై ఊరే లేదోయి
//పాడరా//

ఈ జగతి సృష్టికి మూలం బ్రహ్మయితే...
ఈ ప్రగతికి మూలం కరణమేనోయి...
మన శిష్ట కరణమేనోయీ.
//పాడరా//

- వాడాడ ఉమామహేశ్వర్ రావు
https://www.youtube.com/watch?v=M-pkx8ARjUk

## శిష్ఠకరణఖ్యాతి - ఘనమైన ఖ్యాతి

తెలుగు భూసుర ఖ్యాతి భాసురమ్మగు రీతి
అన్ని రంగములందు వెలుగ జేసిన ఖ్యాతి
ఇది సరస్వతి తేజపు రాసి
ఇది క్షాత్ర తేజపు వాసి కలగలసి వెలసిన
సకల సద్గుణరేఖ.....
ఇది మన శిష్ఠకరణ ఖ్యాతి ఇది ఘనమైన ఖ్యాతి



బోధనం, మంత్రాంగమనెడి రెండుయంచుల పదును కత్తికి
మనసు పొరలను వరగ జేసిన భూసురేంద్రుల ఖ్యాతి
ఇది మన శిష్ఠకరణ ఖ్యాతి ఇది ఘనమైన ఖ్యాతి

రాజ్యమునకు మంత్రియైనా గ్రామమునకు కరణమైనా
కలము పట్టిన కవియునైనా హలము బట్టిన రైతుయైనా
కత్తి బట్టిన యోధుడైనా కోశమునకధినాథుడైనా
సజ్జనుండగుఒజ్జయైనా ప్రాణదాతగు వైద్యుడైనా
కట్టడమ్ముల తీర్చి దిద్దెడి దిట్టయగు ఘన శిల్పియైనా
తన లక్ష్య సాధనే తన తపంబని యెంచునట్టి
కర్మయోగుల ఘర్మ బిందువు కాంతి రేఖల ఖ్యాతి
ఇది మన శిష్ఠకరణ ఖ్యాతి ఇది ఘనమైన ఖ్యాతి

మంత్రులైన రాజులైనా గ్రామ నామపు తేజులైనా
ఇంటి పేరుకు మింటినంటే కీర్తి రేఖలు వెలుగు ఖ్యాతి
మన శిష్ఠకరణ ఖ్యాతి ఇది ఘనమైన ఖ్యాతి

- హరిబాబు బలివాడ

## గురువు



*గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.*

శ్రీ గురుభ్యో నమః.

ఆధ్యాత్మిక మార్గంలో శిష్యుడికి సద్గురువు ఉండాలి. గురువు కోసం శిష్యుడు లేక శిష్యురాలు చేసే అన్వేషణ అతడు లేక ఆమె సిద్ధంగా ఉన్నప్పుడు ఒక సద్గురువు ద్వారా ముగిస్తుంది. విముక్తి కోసం నిరంతరం తపన పడినప్పుడు, శిష్యుల జీవితంలో ఒక గురువు ఖచ్చితంగా కనిపిస్తాడు. సగటు ఆధ్యాత్మిక సాధకుడు జీవితం యొక్క ఉద్దేశ్యం ఏమిటో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తాడు మరియు "మనం ఎందుకు పుట్టాము, మరణం తర్వాత మనం ఎక్కడికి వెళ్తాము" వంటి ప్రశ్నలకు సమాధానాలు, మరియు అతని మనస్సును ఇబ్బంది పెట్టే అనేక ప్రశ్నలకు సమాధానాలకోసము పరితపిస్తాడు. ప్రతి విషయంపై శిష్యునికి ఉండే స్థిరమైన సందేహాలను గురువు సమాధానపరచి శిష్యుల మనస్సును ప్రశాంతపరుస్తాడు, తద్వారా అది సాధకులని సహజంగా ధ్యానం వైపుకి తీసుకువెళ్తుంది. గురువు యొక్క ఉనికి విద్యార్థిని ప్రశాంత పరుస్తుంది మరియు అర్థవంతమైన ఒంటరితనంని తీసుకువస్తుంది. ఆత్మసాక్షాత్కరించిన గురువు శిష్యునిలో ఆధ్యాత్మికత అనే అగ్నిని వెలిగిస్తాడు. అట్టి గురువుకు ఆ సామర్థ్యం ఉంటుంది. అతను లేదా ఆమె ఎంచుకుంటే శిష్య యొక్క అనేక జీవిత సంచిత కర్మలను నిర్మూలనచగలరు. గురువులు ఆకస్మికంగా ఆధ్యాత్మిక శక్తిని ప్రసరింపజేస్తారు. అది శిష్యులను సరైన జీవన దిశలో నడిపిస్తుంది.

గురుపరంపరలో గురువును అత్యున్నతంగా గౌరవిస్తారు. గురువే శివుడు, విష్ణువుతో సమానం, బ్రహ్మతో సమానం. గురువునే పరబ్రహ్మంగా భావించాలి. ఈ అంతులేని సంసారం నుండి బయటపడి మోక్షానికి చేరే మార్గం గురువు. పూర్వకాలంలో శిష్యులు తమ ఆశ్రమాలలో గురువులకు సేవ చేసేవారు. ఈ రోజుల్లో కూడా గురువుకు సేవ చేసే అవకాశం పొందిన విద్యార్థి అదృష్టవంతుడే. గురుగీత అనేది గురువు యొక్క ప్రాముఖ్యతను చెప్పి మరియు గురువును సేవించే విధానమును చెప్పే ఒక గ్రంథం. ఆదిగురువుగా పిలవబడే శివుడు పార్వతీదేవికి గురు రహస్యాలను ఈ గ్రంధము ద్వారా వెల్లడించాడు. నిజమైన శిష్యులు గురు పాద పద్మాల వద్ద సాంత్వన పొందారు. గురు పాదుకా స్తోత్రం గురువు జ్ఞాన సముద్రం అని తెలుపుతుంది. అంతులేని జీవన్మరణ చక్రాలను దాటడానికి గురు వారధి. గురువు శిష్యుని మనస్సు వైరాగ్యములో నిమగ్నమయ్యేటట్లు చేస్తాడు.

భారతదేశం ఎందరో గురువులకు జన్మనిచ్చింది. మోక్షాన్ని పొందే జ్ఞానం గురువుల పరంపర ద్వారా అందించబడింది. శక్తిపథంలో గురువు శిష్యులో కుండలిని మేల్కొలుపును. పూర్వ జన్మల సత్కర్మలు ఈ జన్మలో సరైన గురువును చేరుకోవడానికి సహాయపడతాయి. గురువు అద్వైతాన్ని అనుభవించినవాడు మరియు ఎల్లప్పుడూ అద్వైతములో నివసించేవాడు. శిష్యుడు గురువును ఆకట్టుకొని తన ఆధ్యాత్మిక ఎదుగుదలకు అనుగ్రహించేలా చేసుకోనవలెను . శిష్యుల విముక్తి కాంక్ష కేవలం గురువు ద్వారానే తీరుతుంది.n

గురువులు బద్రి నారాయణ్ గారు, శ్రీ లెస్లీ టెంపుల్ థర్స్టన్ గారి అనుగ్రహము వల్ల ఈ వ్యాసాలు రాయడం సాధ్యమైంది.

# ప్రశంసా వర్షం

## లేఖ గురుంచి శిష్టకరణాల స్పందన

Sista Karnams Subha lekha is the herald of Inspiration and Talent reflecting a Spectrum of Art and Culture for Wisdom and Wealth.

*- Smt. Rajakumari Patro, Patron, AIPSKA*

శిష్టకరణ లేఖ పై నా సంతుష్టి భావన.

ఈ లేఖ ని శిష్టకరణ "లెజెండ్"అని కూడా పర్యాయముగా ప్రయోగించవచ్చు.ఈ ఆరుగురు 18 పర్వములాంటి శ్రేష్ఠులుఈ రథసారధ్యము చేస్తున్నారు.ఇదే దీని అద్భుతముచ్చల రియల్, ఇంట్రెస్టింగ్, attractive, మరియు క్లాసికల్ గా దిన దిన చక్రవడ్డి నిష్పత్తి తో మన ఈ శిష్టకరణ లేఖ వేగా గతి తో పయనిస్తుంది. ఎందరో చిత్రగుప్తులు, ఇంద్రధస్సులు, అరుంధతి నక్షత్రాలు మనలో ఉన్నారు. అప్పుడప్పుడు మిణుకుమంటుంటారు.. శిష్టకరణ లేఖ ఈ ప్రత్యేక వజ్రాలని మనకు అందజేస్తూ మరియు ఈ దిగ్విజయ యాత్ర సృష్టి ఉన్నంతవరకు. ఘంటా పథముగా సాగించాలని అభిష్టిస్తు..ఆశీర్వదిస్తూ..

మీ అందరి బంధువు..

*- కొండవలస శ్రీనివాసరావు*

*Sr. Gaztd. Rly. officer(Retd)*

*రాయపూర్.9340946938*

"Lekha" team is indeed praised worthy. The team is embellishing its Newsletter with various important news and events which are very much useful for our community on the whole. It is also covering the news of various state units of Sista Karanams diligently by creating a "Fraternity Page" in Lekha. It is a great thing.

Lekha's teamwork is also very much effective and the Team deserves lot of admirations and applauses. I, on behalf of AIPSKA hereby convey my best wishes to "Lekha" on the occasion of its "Anniversary".

*- Vadada Umamaheswar Rao,*

*Working President, AIPSKA*

Congratulations to Lekha Team for completing one year and rendering incessant service to the community. I wish all your digital initiatives grow exponentially in the interest of Sista karana community development"

With compliments,

*Hari Mohan Patro, General Secretary,*

*AIPSKA*

Very Warm Congratulations to whole Lekha Team. Very big round of applause for bringing whole Sista Karanam Community to one Platform and formed a very big family. Really Lekha Magazine Created a History. Waiting for more Laurels in future.

*- Sandhya Raj Mantri, Jt. Secretary, AIPSKA*

I am happy to note that LEKHA bilanguage [in English and Telugu] e-magazine is going to celebrate its first anniversary. The team of editors is professionally rich in editing and organizing the articles as well as releasing the LEKHA every first Sunday of the month for readers. It is important to note that the editors are encouraging amateurs and professionals for publishing their articles. LEKHA has reached a global audience including sistakaranam community and other communities and religions because the LEKHA covers everyone's interests. I wish the editors to continue the spirit of quality of LEKHA. Wishing the editors and readers all the best. A happy new year.

*- Dr. Bheema Rao, Bhubaneswar*

Hearty Felicitations to 14 Member Dynamic and Passionate Team-Lekha of Sistakaranam Ikya Vedika for successfully completing one year! Four Pillars of Strength of SKIV are its Website, Lekha, Social Media (YouTube, Facebook, Instagram and WhatsApp Groups) and highly interactive Weekly Meetings. In the Digital World of ICT., this community monthly Newsletter, is being released regularly on every first Sunday, with rich contents serving its very purpose, disseminating news from all over the world, outreaching every corner and helping to network. Simply, SKIV is the Encyclopedia for the Sistakaranams relentlessly working for the Patnaiks of the World.

*- Prof. Chowdari Prasad, Bengaluru*

I congratulate the Sista Karnam Lekha team for successfully running the magazine and celebrating its first anniversary. The magazine is covering all the important activities of all the Sista Karnam associations spread in various states. It is identifying the talents in the community, more particularly of the bright students and their achievements in all fields. there by it is encouraging the new talents in the community.

By reading the magazine young generation of the community could able to know how the community is spread in India and abroad. It is filling caste spirit among the members of the community resulting unity in the community. The magazine is furnishing the update information on the efforts that are being made by the various associations to include our community in OBC list.

As result of the messages in Magazine, young generation in the community created few groups like "Yuva Sista Karana" and sharing the news of employment and openings in various companies to the un employed youth in the community. The magazine is a step and foundation for unifying the community and also in achieving the status of OBC.

I heartfully appreciate and wish the Lekha Team would successfully run the Magazines for years in more professional manner and achieve the desired result.

*- DSB Kumar, JD( Legal ), Enforcement Directorate, New Delhi.*

మీ సంపాదకీయం లో ప్రచురిస్తున్న లేఖ ఈ-పత్రిక క్రమం తప్పకుండా చదువుతున్నాను. పత్రిక పంపుతున్నందుకు నా అభివందనములు. నాకు తెల్సినంతవరకు మన కులం లో నడుపుతున్న ఏకైక పత్రిక.

శిష్టకరణం అంటే ఏమిటో లేఖ ద్వారా చాటిచెప్పిన ఘనత మీకే దక్కుతుంది. మీ సంపాదకీయ బృందం చేస్తున్న అవిరల కృషి అభినందనీయం. ఈ పట్టుదలతో మరిన్ని వార్తలతో ప్రచురించాలని కోరుకుంటున్న. పత్రిక వార్షిక మహోత్సవ సందర్భంగా నేను మిమ్మల్ని మరియు మీ సంపాదకీయ సభ్యులందరిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.....

*ఏ. ఆర్. కె. రావు,*

*వర్కింగ్ ప్రెసిడెంట్, సిష్టకరణం వెల్ఫేర్ అసోసియేషన్, హైదరాబాద్, విశ్రాంత డైరెక్టర్, ఎం. ఎస్. ఎం. ఇ.*

# ప్రశంసా వర్షం

## లేఖ గురుంచి శిష్టకరణాల స్పందన

"లేఖ అంటే శిష్ట కరణ సమాజ ప్రతిభకు చెరగని రేఖ" ముఖ్యంగా ఈ లేఖ మాస పత్రిక స్థాపించి మొదటి వార్షికోత్సవం జరుపుకొనుటకు సంసిద్ధమవుతున్న సందర్భంగా ఈ డిజిటల్ మాసపత్రిక స్థాపించిన వ్యవస్థాపక మహా రథులు అనుసంధాన రూప కర్తలైన సర్వ శ్రీ మంత్రి నరసింహారావు గారు, నరేష్ గారు, నరహరి గారు, జన్నుమహంతి వెంకట చంద్రబాబు గారు, కరకవలస రవి గారు, డబ్బీరు సురేష్ గార్లకు ముందుగా నా అభినందన మందారమాల తో హృదయ పూర్వకంగా సత్కరిస్తు....... ఈ లేఖ పత్రిక కేవలం శిష్టరక్షణ సమాజ చరిత్రలో నే కాక ప్రస్తుత పోటీ ప్రపంచ డిజిటల్ వ్యవస్థలోనే చిత్ర విచిత్ర రంగులతో, సకల హంగులతో, ముచ్చటిగా మురిపించే చిత్రాలతో, అతి చక్కని విశ్లేషణతో, ఎవ్వరినీ నొప్పించక అతి చాకచక్యంగా ఒప్పించి సామాన్యుల నుండి యావత్ సభ్య సమాజం వరకూ లేఖ అంటే " ఔరా" అనిపించే విధంగా కనువిందు చేస్తూ, అతి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన డిజిటల్ వ్యవస్థను తలదన్నే విధంగా మన సమాజ బందు హృదయాల్లో వికసిస్తున్న "ఈ లేఖ_ మా లేఖ_ నా ప్రత్యేక లేఖ" గురించి ఎంత చెప్పినా తక్కువే ! ముఖ్యంగా మన అందరికీ అర్థమయ్యే విధంగా ప్రముఖ ముఖ్య తెలుగు ఇంగ్లీష్ రెండు భాషలలో ఎక్కడ కూడా పొల్లు పోకుండా చదువుతూ ఉంటే చదవాలని అనిపిస్తు ఉర్రూతలు ఊపే ఉత్సాహాన్ని కలిగిస్తూ, ఆకర్షణీయమైన హంగులతో నెల మొదటి ఆదివారం కోసం గడచిన నెల చివరి ఆదివారం నుండే రోజులు లెక్క పెడుతూ ఎదురు చూస్తున్న ఈ అశేష శిష్టకరణం సమాజ బంధువులు అందరిలో మొట్టమొదటిగా నాకు నేనే అని తెలియజేయుటఅక్షరసత్యం........ దేశ నలుమూలల నుండి మన శిష్టకరణం సమాజ కీలక సమాచారాలను అనేక ఆనంద ఉత్సవాలను వివాహ పరిచయ వేదిక లను అదే కాక సమాజ యువత ఉపాధి కల్పన కై అనుభవ జ్ఞానులైన శిక్షకుల తో శిక్షణపై తర్ఫీదు చేస్తూ, మన సమాజానికి అవసరమైన న్యాయ సంబంధ సలహాలు సూచనలను ప్రచురిస్తూ సమాజ అభివృద్ధికి కపటము లేని ఐక్యత రాగాన్ని అందిస్తూ అందరినీ ఆకర్షించి ఆకట్టుకునే విధంగా దినదినాభివృద్ధి చెందుతూ, మన అందరికీ " జ్ఞానదీపిక " ఈ మన సమాజ " విజ్ఞానజ్యోతి " కి మనసారా అక్షర వందనం .....

ఈ లేఖ వ్యవస్థాపకులైన సమాజ పోరాట యోధులైన నా అభిమాన సోదరులకు నా వంతుగా ఎల్లవేళల వెనువెంట ఉండగలరని విజ్ఞప్తి ప్రతిజ్ఞ చేస్తూ ముఖ్యంగా అక్షరదీపిక అయిన మన సమాజం దైవం చిత్రగుప్తుని ఆయుధమైన కలముతో నా సోదరుల ప్రతిభతో లిఖించబడుతున్న ఈ లేఖ ఇరుతెలుగు రాష్ట్రాల నుండి మొట్టమొదటిగా ఆవిర్భావం చెందడం వల్ల సంతోషిస్తూ....' చిత్రవిచిత్రాలు లేఖ " " మన మనసులను కదిలించే ఓ సువర్ణ రేఖ "

నీకు ఇదే వందనం జై కరణం ..... జై జై శిష్టకరణం

ధన్యవాదం .

*- Sri DV Krishna Rao, Hyderabad*

**BEST WISHES TO OUR BELOVED LEKHA ON ITS FIRST ANNIVERSARY**

The name lekha itself reveals so many worthwhile feelings in life. However, it is an encyclopedia of news, events and emotions of entire SistaKaranam community at global level. It is really astonishing that "Lekha" completed 12 successful months and entering a new year 2022. Being the president of A.P. SistaKaranam Association, I really appreciate the team for their remarkable work in collating valuable information from all sectors of the world right from remote village to global domains.

Despite being active in this organization, many of us are unaware of some important facts, eminent personalities who rendered invaluable service for the progression of our community. Yet, our younger generation are so enthusiastic to serve our community besides their daily busy schedule.

I request the Lekha team to plan for an all-India tour to further strengthen our organization in a befitting, honest and selfless manner. I urge you to sacrifice our egos, superior complexes and other negative emotions for the greater good and make a goal for holistic welfare of Sistakaranam community. Let us pledge together our devotion towards this goal and to print a well-educated Lekha in the ensuing New Year 2022.

My best wishes to the team. Ever yours,

*- POLUMAHANTI UMAMAHESWARA RAO*

*President – AP Sistakaranam Association.*

Reaching Sistakaranams all over the globe..living even beyond seven seas

***

Since its inception 12 months back, Sistakaranam Lekha monthly tabloid is disseminating very valuable information useful to sistakaranams all over the globe. This is professionally run monthly journal by the dedicated team purely with service motto and without any monthly subscription or any cost to the reader. You can see the professionalism in running this journal .. in the article published in Sept 2021 lekha..The 7C's of making Lekha (Catch - sourcing of content , Create - first draft in one language , Convert- Translation to other language , Compose- Designing the pages, placing the content , Check- Proof reading of the pages , Cast- Publish to a PDF and Circulate- Share it in different groups) All 7 Cs bringing entire sistakaranam world living even beyond 7 seas. This is an herculean task by the team which deserve kudos. Wishing Sista Karanam Lekha and శిష్టకరణంలేఖ a hundred years

శతమానంభవతి.

*- Sadasivuni Lakshmana Rao.Vizag*

శిష్ఠకరణ లేఖ డిజిటల్ మ్యాగ్ జైన్ ప్రథమ వార్షికోత్సవ

శుభ సందర్భంలో లేఖ ప్రతినిధులకు హృదయపూర్వక అభినందనలు

శిష్ఠకరణ లేఖ ప్రతీ నెల మొదటి వారంలో మన శిష్ఠకరణాల ఇంటిలో ఆత్మీయ అతిథిగా దర్శనమిచ్చే గొప్ప డిజిటల్ పత్రిక.

రాభోయే భవిష్యత్ తరాలకు, స్పష్టమైన ఉచ్చరణకి,ధారణశక్తికి జ్ఞాపకశక్తికి,మానసిక వికాశం కోసం, ఏకగ్రతపెరుగుటకు, శిష్ఠకరణ సమస్యలకు పరిష్కారంకనుగొనుటకు, అభివృద్ధి చెందుటకు ఏకైక మార్గం ఈ శిష్ఠకరణ లేఖ చదవడమే అనుటలో అతిశయోక్తి లేదు పైన తెలిపిన గుణాలు కలిగిన ఈ పత్రిక దిన దినాభివృద్ధి చెంది ప్రతీ శిష్ఠకరణ ఇంటిలో ఒక భగవత్గీత మాదిరిగా వెల్లి విరియాలని కోరుకుంటూ ఈ లేఖ ప్రతినిధులకు మరొక్కసారి

వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను

*- హరిబాబు బలివాడ*

"If an essence of news/article is captured in a right balance, it not only connects well but also establishes an impact in readers mind. Team Lekha has showcased an art of effective news/ article coverage and presentation. My best wishes to the vigilant Lekha team "

*- B. Shashank, Ahmedabad*

*Creative Host, AIPSKA*

# ప్రశంసా వర్షం

## లేఖ గురుంచి శిష్టకరణాల స్పందన

నెల నెలా మా ముందు వాలే లేఖ

అనుబంధాలను రేకెత్తించే ప్రేమ లేఖ

శిష్ట కరణాల సువిషయ సంగ్రహ సులేఖ

మార్పులను కుంటోంది భావి పౌరుల భాగ్య రేఖ

ముందు ముందు ఇంకా చూపించాలి తన తడాఖ

కరణాల కోసం ,కరణాల చే నిర్వహించబడుతున్న ఏకైక పత్రిక కి పాఠకుడనవటం అదృష్టం గా భావిస్తున్నాను. ఈ పత్రిక కోసం నాతోపాటు మన వారందరు ప్రతినెలా ఆశక్తి గా ఎదురు చూస్తున్నారన్నది అతిశయోక్తి కాదు. ఇందులో ప్రచురితమవుతున్న అన్ని ఆర్టికల్స్ మన చరిత్రని ,ప్రస్తుత పరిస్థితిని , ఆశావహ మైన భవిష్యత్తు కోసం చేస్తున్న కార్యాచరణ ని క్రమం తప్పకుండ తెలియ చేస్తున్నాయి. ఇవన్నీ డిజిటల్ పత్రిక రూపంలో రావటం మూలాన దేశవిదేశాల్లో ఉన్న మనవారితో పంచుకోవడం సులభ సాధ్యమైంది. ఈ పత్రిక మనందరి మానస పుత్రిక గా మరింత ప్రవర్ధమాన మవ్వాలని ఆశిస్తున్నాను.

*- రాయగడ శ్రావణ్ కుమార్ పట్నాయక్, చెన్నై*

కరణం.....

కర - అరణం - అలంకారం ....

శిష్టకరణం లేఖ నీకు నీవే సాటి

కులంకే అలంకారం....కరణాలకు ఆయుధం...

సృష్టి లో శిష్టికరణాలకు విశిష్ట స్థానం. కులం లో లేఖకు విశిష్ట స్థానం. దొంగ దొర అందరూ నీకు సమానమే.. అంగ వంగ కళింగ కాశి మగధ మంచాల సౌరాష్ట్ర ద్రావిడ , కన్నడ.... ఆసేతు హిమాచల్ వరకు ఓ లేఖ నీ ప్రభంజనమే

కరణాలు లేని సంస్థానాలు లేవు లేఖ లేని ప్రాంతాలు లేవు

లేఖలో లేని కరణంలేరు పన్నెండు నెలలు 12 పత్రికలు దిగ్విజయం గా పూర్తి చేసుకున్న ఓ లేఖ జోహార్లు జోహార్లు నీకు . ఎంతో అద్భుతంగా సమర్థవంతంగా నడిపిస్తున్న లేఖ పత్రిక బృందంకు

అను నిత్యం ఆశిర్వదిస్తూ... శుభాకాంక్షలమ్మ నీకు శుభాకాంక్షలు

సాహో సాహో లేఖ

*- కీర్తి పట్నాయక్ శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి*

అఖండ విజయం సొంతం చేసుకున్న లేఖ టీంకు హృదయపూర్వక అభినందనలు

శిష్టకరణం కుల అభ్యున్నతికి లేఖ టీం రూపొందించిన డిజిటల్ మాస పత్రిక శిష్టకరణం మానస పుత్రిక.

పిల్లల ప్రతిభకు ప్రోత్సాహంగా, పెద్దల అనుభవాలకు ఆలంబనగా,

మాలాంటి యువత ఆశయాలకు ఆలోచనలకు ఒక చక్కని వేదికగా....

12 నెలలు పంచ రంగులు, 64 కళలు, సాహితీ సమ్మేళనాలు, సభలు సత్కారాలు, మేధావుల మదిలోని మాటలు, పిల్లల ప్రతిభ పూదోటలో.... పూచిన నా లేఖ.....

యువతకు మార్గదర్శకంగా..యువతే నిర్వహిస్తున్న ఆధునిక భావ పత్రిక. ఇంతింతై వటుడింతై అన్నట్లు రాష్ట్రాలు ఖండాలు దాటి ప్రపంచ ఎల్లలు చెరిపేస్తూ శిష్ట కర్ణాల ఐక్యతను చాటుతూ....

తొలి అడుగు నుండి 12 సంచికలు అప్రతిహతంగా వెలువరించిన.... మీ సభ్యులకు యువత జేజేలు పలుకుతోంది.

మీ పత్రిక యువతకు దిక్సూచి.

దశదిశలు వ్యాపించిన మీ కీర్తి చూసి.

యువత హృదయంతరాలలో నుండి జాలువారిన.... ఈ అభినందనలు మీకే. మీ కీర్తి ఎవరెస్టును తాకె....

All the best Lekha team

*- మానాపురం సురేష్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు*
*శిష్టకరణం యువత*

శిష్టకరణం కలం నుండి జాలువారిన పత్రిక శిష్టకరణ లేఖ అంతర్జాతీయ స్థాయిలో మన సామాజిక వర్గం నుండి ప్రతిభావంతులైన వారిని మనకు పరిచయం చేయడం అందెవేసిన లేఖ ఇది శిష్టకరణ ఐక్యవేదిక గా ఐక్యతా రాగానికి తానం పల్లవించి మంచి వేదికగా చక్కని చిక్కని తెలుగు ఇంగ్లీషు భాషలలో నెల నెల వెలువడుతున్న లేఖ అమోఘం అందరి మన్ననలు అందుకుంటూ! మన సమాజిక కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ దినాదినాబివృద్ధి చెందుతూ! ఇంతితై వటుడింతై అన్నట్లు

మన ఐక్యతారాగానికి ఐక్యతావేదిక లో గల సభ్యుల కృషి కి అబినందించక తప్పదు ఈ సేకరణ అంత సులభంగా జరిగేపని కాదు అంత కృషి ఇందులో ఇమిడి ఉందని చెప్పకతప్పదు ఇది పొగడ్తలు కాదు పొరపాటుగా అన్నమాట కాదు ఇది నిజవాస్తవం ఏదైన కార్యరూపం దాల్చాలంటే మాటలు చెప్పడం కార్యరూపం దాల్చడం వేరు ఏ ఒక్కరిని తక్కువ అంచనావేయలేం ప్రతి ఒక్క సభ్యుల కృషి అబినందనీయం ప్రతి ఒక్కరికి పేరుపేరున అబినందించవలసిన సమయం

ఈ లేఖ ఈ ఐక్యవేదిక వార్షికోత్సవం సందర్భంగా నా మనసులో మాట మీతో పంచుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ! సదా మన సామాజిక సేవలో నేనుసైతం... మీ

*- బలివాడ సత్యారావు, కలం స్నేహితులు కళావేదిక*

మనకోసం లేఖ...

జగమంతా మనమే

ఉద్యోగరీత్యా...

మనమెక్కడున్నా ఘనమే

అదిమన మేధస్సు..

ఎన్నోరంగాలులో మన కీర్తి

మన ఆలోచనలే మనకు భుక్తి..

ఎవరేంటో తెలియాలంటే

అందరిని ఓ చోట చేర్చాలంటే..

ఎంతో ప్రయాస...

అప్పుడే నాంది పలికింది

శిష్టకరణ లేఖ పుట్టింది...

అందరం...మనమందరం

ఒకచోట కలుద్దాం.

ఎవరేమిటో తెలుసుకుందాం..

అదే తపనతో ఆనందంగా..

విషయ శేఖరణతో మన ముందుకు..

సంవత్సర కాలంగా..

సంతోషంగా...

దిన..దిన ప్రవర్ధమానంగా ఎదుగుతూ..

ఇంకా ఎంతోఅభిమానంతో ముందుకు సాగుతూ..

కల కాలం మన మదిలో తులతూగుతూ..

"" శిష్టకరణము "లేఖ" గా""

ప్రధమ వత్సర శుభాకాంక్షలు తో...

ఓ అభిమానిగా...

*- గౌరిప్రసాదరావు కరకవలస, గాజువాక.*

Hello Team Lekha,

Thank you for featuring my daughter, Roshni Kuppili's in Talent Corner. Each and every child has special talent and an opportunity is created in an innovative way to encourage and enhance skills of our community. My son Rohit Kuppili of 7 years too got inspired and fascinated with the published page and wanted his talents to be published too. Kids are so thrilled and also heard from their friends, "Wow yaa, your community is so encouraging ! " Thanks once again to the Team who are relentlessly working towards the goal.

*- Usha Kuppili, Mumbai*

# ప్రశంసా వర్షం

## లేఖ గురుంచి శిష్టకరణాల స్పందన

ఏడు పగ్గాలు, వేయి కళ్ళూ గలదీ, వృద్ధాప్యం లేనిదీ, వీర్యంతో పరిపూర్ణమైనదీ  అయిన అశ్వం రథాన్ని నడిపేటట్లు కాలం ప్రపంచాన్ని నడిపిస్తూన్నది. సకల భువనాలూ, జీవరాసులూ ఆ కాలం యొక్క చక్రాలు. మేథావులైన ఋషులు దానిని అధిరోహించి వెళుతున్నారు.

కాల ప్రభావము నుండి ఎవ్వరూ తప్పించు కోలేరని సూచించడానికే * వేయి కళ్ళు * కలదిగా కాలం పేర్కొనబడింది.

ఇంద్రధనస్సు యొక్క ఏడురంగులు ఏడుపగ్గాలుగా తెలుప బడ్డాయి. కాలప్రభావం లేనిదే  ఏ సంకల్పమూ కార్యాచరణ జరుగదు. అటువంటి సుసంకల్పాన్ని రూపొందించి, కార్యాచరణాన్ని అమలు చేస్తున్న శిష్ఠకరణం సంక్షేమ సంఘ షట్చక్రవర్తుల సామ్రాజ్యమే శిష్ఠకరణం ఐక్యవేదిక. ఈ షట్చక్రవర్తుల మనోబలంతో నిర్మితమైన సేవా వేదికలో  ప్రతీ శిష్ఠకరణ  సభ్యుడూ, ప్రతీకరణం సభ్యుడూ ఒక్కొక్క పునాది రాయి. అంతటి బలీయమైన వేదిక ఈ శిష్ఠకరణం ఐక్యవేదిక.

మరి ఈ షట్చక్రవర్తులలో

శ్రీ దషమంత్రి నరేష్ పట్నాయిక్ గారు, శ్రీ శేషమంత్రి నరిహరనాథ్ గారు, శ్రీ మంత్రి నరసింహారావు గారు,శ్రీ కరకవలస రవి గారు, శ్రీ డబ్బీరు సురేష్ గారు, శ్రీ జన్నుమహంతి చంద్రబాబు గారు సేవారంగంలో నిష్ణాతులై ఉన్నారు.

వీరందరి మనోభావాలూ, ఆలోచనా సరళి, సంకల్ప బుద్ధీ ఒక్కటే. అదే ప్రతీ కరణం, ప్రతీ శిష్ఠకరణం కు సేవలందించటం.

మనందరి సమూహబలం, ఐక్యతాబలం వేదిక శిష్ఠకరణ ఐక్యవేదిక. ఈ మనందరి వేదిక నుండి వెలువడుతున్నదే  లేఖ. ఈ లేఖ మన అంతర్జాతీయ సభ్యులకు కూడా సహాయకారి, సలహాదారిగా కార్యశీలత ప్రదర్శిస్తుందని చెప్పటంలో సందేహం లేదు. రాబోయే కాలంలో మన సభ్యులకు ఇంకెందరికో మార్గదర్శి కాగలదని ఆశిస్తూ, ఇలాంటివి శత వార్షికోత్సవాలు జరుపుకోవాలని  కోరుకుంటూ...

మీ అందరి

*- డా..సదాశివుని బాబూరావు (మన్యం బాబూ రావు)*

*విశాఖపట్నం.*

"Lekha" has always been like a super motivating tool . Going through it not only helps one to know about the concise community activities all over but also encourages one to come forward with their talents & hidden interests to the benefit of the community. Hats off to the whole team behind it

*-Sudeepti Behara , Hyderabad*

I convey my congratulations on completion of first year of Lekha magazine. I also congratulate the team members who are actively associated with the Publication of magazine. Despite a difficult task the team did an excellent job of collecting and editing the materials clearly and accurately. They deserve applause and appreciation from every member of the association. But for their efforts and dedication, the magazine would not have attained excellence and set a high standard. The contents and topics of the magazine are entertaining, Interesting and worth reading.

I take the opportunity to send my good wishes for future publications of this prestigious magazine.

*- K.Sita Rama Murty Patnaik (IA&AS(Retd)*




వాణిజ్య ప్రకటన

# ఐక్యవేదిక విశేషాలు

## వెబ్ డెవలపర్ల కోసం చూస్తున్నాం !!!

శిష్టకరణం ఐక్యవేదికకు వెబ్/యాప్ డెవలప్ మెంట్ నైపుణ్యాలు కలిగిన కొంతమంది వాలంటీర్లు అవసరం ఉంది, ఈ కింది అంశాలపై పని చేయడానికి:

- శిష్టకరణం ఐక్యవేదిక వెబ్ సైట్ ని డెవలప్/అభివృద్ధి చేయడం.
- ఎప్పటికప్పుడు వెబ్ సైట్ యొక్క అప్ డేట్.
- మొబైల్ యాప్ అభివృద్ధి.

ఆసక్తి ఉన్నట్లయితే, దయచేసి మీ సమాచారాన్ని దిగువ లింక్ లో అందించండి:

https://skiv.online/wrapper/4/skiv-volunteer

లేదా, 9948953357 మీద శ్రావణ్ కు ఫోన్ చేయండి

## వివిధ కార్యక్రమాల్లో ఐక్యవేదిక సభ్యులు










ఎగువ ఎడమ నుండి సవ్యదిశలో: సురేష్ డబ్బీరు, రాజేష్ అంపాలం, భరత్ వికాస్, యజ్ఞ వివేక్, దుర్గా చరణ్, చేతన్ కుమార్, సందీప్ కొట్టకి, మరియు శ్రవణ్ రాయగడ.

## అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org

https://skiv.online/VivahaVedika

https://www.facebook.com/sistakaranam.community

https://www.instagram.com/sistakaranamikyavedika/

https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

## లేఖ బృందం

**ముఖ్య సంపాదకులు**



చంద్రబాబు జేవీ
80748 00939,
jvcbabu@gmail.com

**ప్రచురణ కర్త**



నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533
naraharinath@hotmail.com

**సహ సంపాదకులు**



వందన ఆదివిష్ణు
80560 18566



చంద్రమౌళి డబ్బీరు
70139 42649



అవిలాల శ్రీధర్
70757 35811



రవి కరకవలస
96522 33372

**గౌరవ సంపాదకులు**



సదాశివుని లక్ష్మణ రావు
92477 83307

**ఉప సంపాదకులు**



అనంత ప్రసాద్ డొంకాడ
99634 36716

**ప్రతినిధులు**



నరేష్ దశిమంత్రి
ప్రజా సంబంధాలు
96405 67625



నరసింహారావు మంత్రి
ముఖాముఖీ సమన్వయకర్త
87127 15448



సత్యనారాయణ మూర్తి పి.
ఆంధ్ర ప్రదేశ్/తెలంగాణ
95058 13468



బాల గంగాధర్ మంత్రి
వ. బెంగాల్
90467 86101



మహేశ్వర్ నాగుమంత్రి
ఛత్తీస్ గఢ్
98930 31580



శ్రీనివాస లుంబారు
ఛత్తీస్ గఢ్
78694 79400

## లేఖ పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టిభావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచుకోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరువున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్థన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.